


సంపుట : ౮. ప్రమాది, పుష్యము · జనవరి, 1940. సంచిక : ౬

మద్రాసు సమస్య

1939-వ సంవత్సరం గతించి పోయింది. ఐనా మద్రాసుసమస్య మీాద అది వేసినముద్ర చిరకాలము నిలిచివుండేదిగా వుంది.

గతవత్సరపు ద్వితీయార్థంలో మదరాసులో ఆంధ్రమండల కాంగ్రెస్ సంఘానికిన్నీ, తమిళమండల కాంగ్రెస్‌సంఘానికిన్నీ వైషమ్యం ప్రబలి దినదినాభివృద్ధిని పొందింది.

తగాదా ఆ రెండుసంఘాలతో తుదముట్టలేదు. అది తమిళనాడు రాష్ట్రీయకాంగ్రెస్‌సంఘం వరకు కూడా పాకింది

చిత్రమేమిటంటే ఈతగాదాలో మదరాసుమండల తమిళ కాంగ్రెస్‌సంఘం ఫిర్యాదిగా, మదరాసు మండల ఆంధ్రకాంగ్రెస్ సంఘం ముద్దాయిగా కనిపించడం. ఇంతకూ మదరాసుమండల ఆంధ్ర కాంగ్రెస్ సంఘం చేసిన నేరము ఏమిటి ?

మదరాసు భావిఆంధ్రరాష్ట్ర రాజధాని కావాలని కోరడమే.

అయితే ఆసంఘం ఈకోరికను ఎట్టి ఉపపత్తికాని, ఎట్టికారణము కాని లేకుండా కోరడములేదు. మదరాసుజనాభాలో సగము మంది ఆంధ్రులు వున్నారు. కాగా ఈపట్టణముఆంధ్రరాష్ట్రరాజధాని కావాలని మదరాసుమండల ఆంధ్ర కాంగ్రెస్ సంఘంవారి వాదము.

కానైతే ఇప్పటి జనాభాలెక్కలు మదరాసులో సగభాగం ఆంధ్రులు వుండడాన్ని రూపించడం లేదు. 1931 జనాభాలెక్కలు మదరాసులో ఆంధ్రులు సగభాగం వుండడాన్ని ఒప్పుకోటం లేదు. ఆనాడు అరవ ఎన్యూమరేటర్ల పితలాటకంచేత ఆంధ్రులు ఎందరో అరవలకింద జమఐనారు. ఆవిషయాన్ని మదరాసుమండల ఆంధ్ర కాంగ్రెస్‌సంఘమువారు పదేపదే జ్ఞప్తికి తెస్తున్నారు.

ఇది సత్యగర్భితమైన విషయం. ఉన్నమాట అంటే ఉలిక్కిపడడ సహజం. అప్రకారమే మదరా మండల ఆంధ్రకాంగ్రెస్ సంఘ వారి ఈ సత్యవాక్యానికి, ఈ ధార్థవాదానికి మదరాసు మండ తమిళకాంగ్రెస్ సంఘంవారు ఉ క్కిపడి మదరాసులో ఆంధ్ర మ డల కాంగ్రెస్‌సంఘం వుండనేకూ దనే సాహసానికికూడా పూను న్నారు. ఆపూనికకు ప్రాతిపదిక ఒక తీర్మానాన్ని చేశారు.

"మదరాసు మహానగరం త ళనాటి రాజధాని, కాగా ఆప ణంలో ఆంధ్రమండల కాంగ్రె సంఘం వుండడానికి ఈ కమిటీవా తమ నిరసన తెలుపుతున్నార మదరాసు మండల కాంగ్రె కమిటి ఆంధ్ర అరవ భేదము కుండా వ్యవహరిస్తావుంది కా మదరాసులో ఆంధ్రమండల కా గ్రెస సంఘాన్ని రద్దుచేయడా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమి

కోరవలసిందిగా తమిళనాడు రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘంవారిని ఈకమిటీవారు ప్రార్థిస్తున్నారు.''

మదరాసు మండల తమిళ కాంగ్రెస్‌సంఘంవారి తీర్మాన మిది.

ఈకాంగ్రెస్ సంఘం ఈతీర్మానాన్ని చేయకపూర్వమే తమిళనాడు రాష్ట్రీయకాంగ్రెస్ సంఘపు కార్యనిర్వాహకవర్గంవారు ఆంధ్రరాష్ట్రాందోళనపేర ఆంధ్రనాయకులు కొందరు ముఖ్యముగా మదరాసు మండల ఆంధ్రకాంగ్రెస్ సంఘాధ్యక్షుడు సరిహద్దుసమస్యనుగురించి ప్రచారం సాగిస్తూవుండడాన్ని నిరసించారు.

అంటే ఏమన్నమాట?

మదరాసుమండల తమిళ కాంగ్రెస్ సంఘమువారున్నూ, తమిళనాటి రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘపు వర్కింగ్ కమిటీవారున్నూ ఆంధ్రసమస్యపట్ల, మదరాసులో ఆంధ్రులహక్కులపట్ల ఏకహృదయముతో వున్నారనేకదా?

మదరాసు మహానగరం తమిళనాటికి రాజధాని అనీ, అక్కడ ఆంధ్రమండల కాంగ్రెస్ సంఘానికి తావులేదనీ తమిళనాటి కాంగ్రెస్‌సంఘం వాదంతో మనంకూడా అంగీకరిద్దాము.

అయితే అప్పుడు ఒకప్రశ్న వస్తుంది. మదరాసులో ఆంధ్రమండల కాంగ్రెస్‌సంఘం వుండరానిదైతే అది వుండరానిదని అది ఏర్పడినప్పుడే అభ్యంతర పెట్టాలి కాని ఈనాడు అభ్యంతరం పెట్టడంలో అర్థంఏముంది?

వత్సరాలుగా మదరాసులో ఆంధ్రమండల కాంగ్రెస్‌సంఘం వ్యవహరిస్తూవుంది. తమిళనాడు కాంగ్రెస్‌సంఘం ఆవ్యవహారాన్ని ఒప్పుకునివుంది. 1934 లో కాబోలు ఆ సంఘం మదరాసులోనుంచి ఆంధ్రకాంగ్రెస్‌సంఘాన్ని లేవగొట్టడానికి ప్రయత్నించింది. ఆప్రయత్నంలో శ్రీసత్యమూర్తి ప్రధానపాత్రఐవుండినాడు. ఆనాడు అతడు తనవాదాన్ని కాంగ్రెస్ పెద్దలచేత ఒప్పించలేక పోయాడు.

ఈనాడు ఆసత్యమూర్తే మదరాసుమండలతమిళకాంగ్రెస్ సంఘానికి అధ్యక్షుడై వున్నాడు. ఈ అధ్యక్షపదవితో పరవశుడై అతడు ఆనాటిమాట మరచి తిరిగి ఈనాడు మదరాసునుంచి ఆంధ్రకాంగ్రెస్ సంఘాన్ని తరిమివేయడానికి తాపత్రయపడుతున్నాడు.

మదరాసులో ఆంధ్రమండల కాంగ్రెస్‌సంఘం ఏర్పడేటప్పుడు అభ్యంతర పెట్టలేదు.

అది పలువత్సరాలుగా వ్యవహరిస్తూ వచ్చినప్పుడుకూడా అభ్యంతర పెట్టలేదు.

1934 లో దానికి ఉద్వాసన చెప్పడానికి ప్రయత్నించి అరవలు విఫలులయ్యారు.

ఐనా, ఈనాడు అరవలు ఆ పాతసంగతులన్నిటినీ మరచిపోయారు. ఇన్నాళ్లుగా ఒప్పుకుని వున్న సంఘాన్ని ఈనాడు ఒప్పుకోమనేవాదం ఒప్పదనే విషయం ఆ మరపులో వారికి తట్టలేదు.

ఆంధ్రులకు రాష్ట్రంవుండాలని అరవలున్నూ ఒప్పుకుంటారు. రాష్ట్రంవుండవలసి వచ్చినప్పుడు రాజధానికూడా వుండాలికదా. ఆరాజధానీనగరం మదరాసే ఐతే అరవలకు బాధఏమిటి?

ఇంతకూ ఆంధ్రులకోరిక అన్యాయమైనదీ అనుచితమైనదీ కాదు. మదరాసులో ఏభాషాప్రజలు ఎంతమంది వున్నారో తేల్చుకోడానికి జనాభా లెక్కలు నిష్పక్షపాతబుద్ధితో తీసుకోబడాలని ఆంధ్రులు కోరుతున్నారు. నిజంగా మదరాసులో అరవలే సంఖ్యాధికులైనప్పుడు ఈ కోరికకు అరవలుఅంగీకరించకపోవడములోనూ, అభ్యంతర పెట్టడంలోనూ అర్థములేదు.

తమిళకాంగ్రెస్ సంఘంవారు ఆసంగతిని గురించి అసలే తలపెట్టక మదరాసునుంచి ఆంధ్రకాంగ్రెస్ సంఘాన్ని లేవనెత్తతలచడం వారి వాదదౌర్బల్యానికి సాక్షిఐవుంది.

అరవలకు తాము గాంధిగారి వియ్యపుజాతివారమనే అహంభావమూ, కాంగ్రెస్‌లో తమమాట చెల్లుతుందనే ధీమా వుండివుండవచ్చు. అంతమాత్రంచేత వారు న్యాయాన్ని అన్యాయంగా చేయలేరు.

మద్రాసులో ఆంధ్రుల హక్కుల్ని అరవపితలాటకానికి అనుమతించే కాంగ్రెస్‌కూడా కాదనలేదు.



స్త్రీలు పూజింపబడుచోట దేవతలు క్రీడింతురు.



మహిళాలోకము

ఫిన్లాండుదేశపుస్త్రీలు

ప్రస్తుతం విదేశీవార్తల్లో రష్యాకు, ఫిన్లాండుకు జరుగుతూవున్న యుద్ధాన్నిగురించిన సంగతులు విశేషంగా వింటూవున్నాము.

ఫిన్లాండు చిన్నదేశం. ఆదేశం మీద పెద్దరాజ్యమైన రష్యా ఎత్తివెళ్ళింది. ప్రబలశత్రువు పైబడగా ఫిన్లాండు పురుషులు స్వాతంత్ర్య పరిరక్షణార్థం సకలశ్రమలు పడుతూ సమరాన్ని సాగిస్తూవున్నారు.

ఆ పురుషులకు ఆ దేశపుస్త్రీలు యుద్ధకార్యాల్లో సమస్తవిధాలా చేదోడువాదోడు అవుతున్నారు. ప్రస్తుతం ఒక లక్షమంది ఫిన్నిష్ స్త్రీలు సైనికులవెనక నిలిచి యుద్ధకార్యసంబంధమైన కార్యకలాపంలో పర్యాప్తలై వున్నారు.

సత్యాగ్రహసమరంలో పాల్గొనిన మనదేశపు స్త్రీలను మనం దేశసేవికలంటాము. అట్లే ఫిన్లాండు దేశీయులు యుద్ధకార్యకలాపాల్లో పర్యాప్తలైవున్న ఈస్త్రీలను లొట్టాస్వార్డులని అంటారు. ఈలొట్టాస్వార్డులది ప్రత్యేక మొక సంస్థ.

1918 లో ఫిన్నిష్ ప్రజలు స్వాతంత్ర్యసమరం సాగించిన సందర్భంలో ఒక సైనికునిభార్య అతిలోకఖ్యాతిని ఆర్జించింది. ఆమెపేరు లొట్టాస్వార్డు. ఆమెపేరిటనే ఆ దేశపుదేశసేవికలఈసంస్థ నెలకొల్పబడింది.

ఆయుద్ధంలో భర్త సమరరంగానికి పోయినప్పుడు ఆమె ఇతర సైనికుల భార్యలవలె ఇంటియందు కూర్చోలేదు. భర్తతోబాటు ఆమెకూడా యుద్ధరంగానికి వెళ్ళింది.

యుద్ధరంగంలో ఆమె అతనికి అన్నము వండిపెట్టేది. చిరిగిపోయిన అతని బట్టలుకుట్టి బాగుచేసేది. అతని గాయాలకు కట్లు కట్టేది. తనభర్త ఐన సైనికుడు మరణించినపిమ్మట ఆమె ఆమాదిరి సేవ ఇతరసైనికులకు చేసేది.

పొరుగుదేశాల్లోని స్త్రీలకంటె ఫిన్లాండుదేశపుస్త్రీలు అనేక విషయాల్లో స్వాతంత్ర్యాన్ని ముందుగా పొందివున్నారు.

ఓటింగు హక్కును సంపాదించడానికి యూరపియన్ దేశాలస్త్రీలలో వారే ప్రథములు.

ఇతరదేశాలలోని వైద్యసంఘాలవారు స్త్రీలను వైద్యవృత్తిలో ప్రవేశించడానికి అనుమతి ఈయకపూర్వమే ఫిన్లాండులో స్త్రీలు వైద్యవృత్తిలో ప్రవేశించి ప్రాక్టీసుచేస్తూ వుండేవారు.

ఫిన్లాండుదేశపు రాజధానీనగరమైన హెల్సింకిలో ఏ పెద్ద బ్యాంకులో చూచినా కౌంటర్లవద్ద స్త్రీలు ఉద్యోగినులుగా వుండడమూ, వారు మంచి చాకచక్యముతో వారికి నిర్దిష్టమైన పనులు నిర్వహిస్తూవుండడమూ చూస్తాము.

ఆదేశపు అన్ని వర్తకశాఖలలోనూ, అన్ని వృత్తులలోనూ స్త్రీలు ఉద్యోగినులుగా వున్నారు.

యుద్ధంలేని రోజుల్లో లొట్టాస్వార్డులు ఏడాదికి రెండువారాలు మాత్రం సైనికకేంద్రాలకు వెళ్ళి అక్కడి కార్యకలాపాల్లో పాల్గొంటారు. యుద్ధకాలాల్లోమాత్రం వారు దినానికి షష్ఠిఘడియలూ ఆపనులు నిర్వర్తింపవలసిందే. ఆ సందర్భంలో వారు మామూలు సైనికులవలెనే యూనిఫారము

దుస్తులు ధరిస్తారు.

ఇంతకూ వారికిగల ప్రధానమైన కర్తవ్యమేమిటి అంటారా? సైనికులకొరకు వంటచేయడం. ఇంకా ఇతర అవసర కార్యాలు చేయడం. ఇంట్లో గృహిణి ఏపని ఐతే చేస్తుంగో యుద్ధరంగంలో సైనికులకొరకు వీరు ఆపనిని చేయవలసి వుంటారు.

ఈలొట్టాస్వర్డు దేశసేవికలలో నే నిపుణురాండ్రు విమానదాడి సందర్భమున వుండే సంరక్షకకృత్యాలు మొదలయినవి చేస్తారు. ఎత్తివచ్చే శత్రువిమానాల్ని గుర్తించడం మొదలయినవి ఆస్త్రీలు చేసేపనులు.

ఫిన్లాండు సేనలలోని ఆశ్విక దళంలోకూడా స్త్రీలు వున్నారు. వారు గుర్రాలకి నాడాలుకొట్టే కమ్మరిపని చేయడానికికూడా సమర్థులై వుంటారు. గుర్రానికి మాలీసుపనిచేసే అనుభవంగలవారు కూడా ఆస్త్రీలలో వున్నారు.

ఈలొట్టాస్వార్డులందరూ స్వార్థమెరుగని దేశసేవికలు. ఈపనులు చేయడంలో వారు ఎట్టి ప్రతిఫలాన్నికాని కోరరు. వారికి జీతము నాతములేదు. ఇచ్చినా వారు పుచ్చుకోరు. పైగా లొట్టాస్వార్డు సంస్థలో తమకు సభ్యత్వం కలిగించిన గౌరవానికిగాను ఏడాదికి ఇంతలని ఆసంస్థకు వారే చందా కడతారు.

లొట్టాస్వార్డు దేశసేవికలనాయకి ఫానీలుకోట్టెన్ సతి స్వాతంత్ర్యయుద్ధం సాగించడంలో ఆమె అందెవేసినచేయి. యుద్ధరంగంలో పాడైపోవడంచేత విడనాడబడ్డ తుపాకులను అన్నిటినీ ఒకచోట చేర్చి వానిని సొంతఖర్చున మరామ్మతుచేయించి తిరిగి సైనికులకు అందిచ్చిన స్త్రీసంఘానికి ఫానీలు కోట్టెన్ సతి అధ్యక్షురాలుగా వుండినది.

ఈలొట్టాస్వార్డు దేశసేవికల చిహ్నము స్వస్తిక. లోకానికి ఇప్పుడు పీడాకరులై వున్న నాజీలకుకూడా స్వస్తికయే చిహ్నము. అయితే ఈలొట్టాస్వార్డులకు నాజీలతో ఎట్టి సంబంధముకాని లేదు. తెల్లటి అట్టమీద రోజాపువ్వు దానిమీద నీలిరంగుస్వస్తికగల బ్రూచ్‌లను వారు ధరిస్తారు.

లొట్టాస్వార్డులను ఇతరదేశస్థులు సమరాంగనలని అనుకుంటారు. నిజానికి ఇట్లా అనుకోడానికి ఆస్కారంలేదు.

వారు సాయుధహస్తులుకారు. వారు యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొనరు. యూనిఫారము దుస్తులు ధరిస్తారనే ఒక్కవిషయంతప్ప వారికి ఇక ఎందునూమిలటరీవాసనలేదు.

వారికి సాల్యూటింగు పద్ధతిలేదు. మెడల్సు పద్ధతి అంతకంటె లేదు. మామూలు మెలుకువలు ఏమీఅక్కరలేకనే వారు శిక్షణకు బద్ధులైవుంటారు.

లొట్టాస్వార్డు సంస్థలోని సభ్యురాండ్రను మొదలు వారికి ఇష్టమైన శాఖ ఏమిటో అడిగి తెలుసుకుంటారు. తెలుసుకుని ఆశాఖలో వారికి కనీసపక్షం ఆరుమాసాల ట్రెయినింగు ఐనా ఇస్తారు. అవసరమైతే మరికొంతకాలం కూడా శిక్షణమిస్తారు.

అన్నిశాఖలవారు సాముదాయకంగా నేర్చుకోవలసిన విద్య ఒకటి వుంది. అది కర్రకాలుతో మంచుమీద నడవడం. కర్రకాలుతో మంచుభూమిమీద తొమ్మిదిమైళ్ళ పరుగుపందెంలో వల్లొని నెగ్గితే తప్ప ఆవిద్యలో ఆస్త్రీ ఆరితేరినట్లు ఎంచబడదు.

...ధుర ఆంధ్రనాయకరాజ్యము దివ్యముగ పాలించిన ఆంధ్రరమణీమణి

మంగమ్మ

పౌర్వాపర్యములఁ బరామర్శించు ప్రాజ్ఞత—
లాభనష్టములఁ దులఁదూఁచి లెక్కించు కార్యజ్ఞత—
ఏకతానమైన రాష్ట్రరక్షాహితబుద్ధి—

స్వభాష, స్వజనము, స్వదే...ము అయినప్పుడే అబలయొకతె ...జ్యలాంఛనములువహించి భూ...నిశాసించుట బహుకష్టము. అట్టి ...ో పరభాష, పరజనము, పరదే...ము అయినప్పు డట్టిపని దుర్ఘట...నను అట్టిచోట రాజ్యము నా...ంచి, పాలించి తాము పుట్టినజా...కిఁ బేరు పెంపులు వెలయించిన ...రమణీమణు లెందరిద్దఱో ఆంధ్ర...తియందుజనించిరి. అట్టివారిలో ...మంగమ్మ యొకతె.

మంగమ్మ దళవాయి లింగమ...నాయకుని కూఁతురు- లింగమ...నాయకుఁడు చంద్రగిరినివాసుఁడు. ...తఁడు తనకొమార్తెను మధరనా...యకరాజైన చొక్కనాధనాయ...కిచ్చి క్రీస్తుశకము ౧౬౬౫-వ ...సంవత్సరమున వివాహముచేసెను. ...మధురనాయకరాజులు ఆంధ్రులు. ...ఆంధ్రభోజుఁడగు కృష్ణదేవరాయల ...కాలమునుండియు మధురనాయక ...రాజ్యమును ఆంధ్రులే పాలించుచు వచ్చిరి.

మంగమ్మ పెనిమిటియైన చొక్కనాధనాయఁడు క్రీస్తుశకము ౧౬౬౯-వ సంవత్సరమున మధుర నాయకరాజ్యసింహాసన మధిరోహించెను. ఇరువదిమూఁడు వర్షములు రాజ్యపాలనముచేసి యాతఁడు ౧౬౮౨-వ సంవత్సరమునఁ బరమపదించెను.

ఆదినములలో సహగమన దురాచారము ప్రబలియుండెను. అయినను మంగమ్మ పతిమరణానంతరము సహగమనము చేయుట కొడబడలేదు. ఆచారఛాందసులగు ప్రజలేమైన అనుకొందురుగాక !, ఆమె చచ్చినవారితోఁజచ్చుట కొప్పుకొనలేదు. ఆదినములలో సహగమన మొక సదాచారముగఁ బాటింపబడుచుండెను. దానిని బ్రతిఘటించువారే లేకుండిరి. మనోద్రఢిమగల రమణీమణి యగుటచేత మంగమ్మ అట్టిదినములలోఁ బ్రజాభిప్రాయమును ధృణీకరించినది. ఏఘోరదురాచారమును బ్రజాహితవాదులైన బ్రిటీషుగవర్నమెంటువారు ౧౮౩౦-వ సంవత్సరమువఱకుఁ బ్రతిఘటింపఁ దలపెట్టకుండిరో అట్టి ఘోరదురాచారమును ౧౬౮౨-వ సంవత్సరముననే మంగమ్మ ప్రతిఘటించి నిలిచినది. ఇది ఆంధ్రరమణుల సంఘదురాచారతిరస్కారప్రియత్వమును లోకమునకు వెల్లడించు మహావిషయము.

చొక్కనాధనాయని అనంతర మాతని కుమారుఁడు రంగకృష్ణ ముత్తు వీరప్పనాయఁడు రాజ్యభారము వహించెను. కాని ఇతఁడు చిరకాలము రాజ్యపాలన మొనర్చుటకు నోఁచుకొనలేదు- పూర్తిగ నేడేండ్లయినఁ బ్రజాపాలన మొనర్చెనో లేదో ౧౬౮౯-వ సంవత్సరమున వీరప్పనాయఁడు స్ఫోటకమువలనఁ జనిపోయెను. ఇతఁడు మరణించుసరి కితనిభార్య ముత్తమ్మ నెలలునిండిన చూలాలు. పతిమరణమున ముత్తమ్మకుఁ గలిగిన విచారమునకు మేరలేదు. ఓపలేని దానవనిదైన నాలోచింపక యామె పతితో సహగమనముచేయ సంసిద్ధపడెను. సహగమనము దురాచారమని దానికిఁ బ్రతిఘటించి నిలిచిన మంగమ్మ తన కోడలిని అందును నెలలునిండిన చూలాలిని సహగమనముచేయనిచ్చునా ! సహా

గమనమొనర్ప ముత్తమ్మ కెంతటి దృఢకాంక్షయైన నున్నది. కాని అట్టి దృఢకాంక్ష కామె నిండుచూలాలితనము తీరని ప్రతిబంధమైనది. ఏమైననేమి తుదకు ముత్తమ్మ అత్తమాటలకుఁ జెవియొగ్గి యప్పటికిఁ దన ప్రయత్నముచు మాను కొనక తప్పినది కాదు.

కొన్ని దినములకు ముత్తమ్మ మగశిశువును గనినది. పిమ్మట నామె తన అత్తయగు మంగమ్మ చెప్పిన హితవచనములనైనఁ బాటింపక సహగమనముచేసినది. రంగకృష్ణ ముత్తు వీరప్పనాయని కుమారుఁడు నాయనమ్మ చేతులలోఁ బెరుగుచుండెను. ఆతనికి విజయరంగ చొక్కనాథుఁడని నామకరణముచేసిరి. అతఁడు మూఁడుమాసముల శిశువై యుండఁగా సింహాసనమెక్కించి సమస్తరాజ్యకార్యములును మనుమనిపేర మంగమ్మయే నిర్వహించుచుండెను.

మంగమ్మ రాజ్యకార్యములనన్నిఁటిని గుర్తెఱిఁగిన ప్రాజ్ఞురాలు. కావుననే మధురనాయకరాజ్యమామె యేలుబడిలో జయప్రదముగ సాగినది. రాజ్యఖలీనము నామె బహుజాగ్రత్తతోఁ బట్టినది. బహుపర్యాయము లామె యుద్ధయాత్రలు సాగింపవలసివచ్చినను మొత్తముమీఁద నామె రాజ్యకాలము శాంతియుతముగ, జయప్రదముగ జరిగిపోయినది. మంగమ్మ రాజ్యకార్యనిర్వహణ భారమును బూనుసరికి మొగలు చక్రవర్తి ఔరంగజీబు దక్షిణభారతదేశమునఁ దన నిరంకుశాధికారమును చెలాయించి ద్రవిడదేశముపై నెత్తివెళ్ళ యోచనలో నుండెను. ఈ సంగతి సందర్భములను దీర్ఘదర్శిని యగు మంగమ్మ బాగుగ యోజించినది. మొగలాయి మహాసామ్రాజ్యమునకు నియంతయైన ఔరంగజేబు అపారసేనాబలముతో మధురనాయకరాజ్యమువంటి చిన్న రాజ్యమున కధికారిణియైనఁ దా నెదిరించి పోరుట రాజనీతికాదని ఆమె నిజమూరసినది.

ఇప్పుడు మంగమ్మను ఏపరిస్థితులైతే యెదుర్కొనెనో ఒక శతాబ్దమునకుఁ బూర్వము గోండుసంస్థానాధీశురాలైన దుర్గావతినిగూడ నట్టి పరిస్థితులే యెదుర్కొనెను. అపారబలసమేతుఁడైన ఔరంగజీబు మంగమ్మపై నిప్పుడెట్లు కత్తిదూసెనో అపారబలసమేతుఁడైన అక్బరు దుర్గావతిపై నప్పుడట్లు కత్తిదూసెను, కాని అప్పుడు దుర్గావతి యొకవిధముగాఁ బ్రవర్తించెను; ఇపుడు మంగమ్మ మఱియొక విధముగాఁ బ్రవర్తించెను. దుర్గావతికిని, మంగమ్మకును ఎంతేని తేడా గలదు ప్రవృత్తియందు. దుర్గావతి రాజనీతినొల్లని వీరాంగన; సమయజ్ఞతలేని సాహసికురాలు. మంగమ్మ అట్లుగాదు. ఆమె రాజనీతియందుండు తికమకల నెఱిఁగిన ప్రౌఢాంగన; కాలానుగుణత్వము బాటించు ప్రాజ్ఞురాలు. ఒకచోట వెనుకముందులరయని వెఱ్ఱిచొరవ; రాష్ట్రరక్ష నేమరిన వీరావేశము; దలముతప్పిన దేశాభిమానము. మఱియొకచోట పౌర్వాపర్యములఁ బరామర్శించు ప్రాజ్ఞత; లాభనష్టములఁ దులఁదూఁచి లెక్కించు కార్యజ్ఞత; ఏకతానమైన రాష్ట్రరక్షాహితబుద్ధి. అగుటచే దుర్గావతి తన అల్పసైన్యమును అక్బరుని అపారసేనాబలముతో నెదురొడ్డి పోరి ప్రాణములను, సంస్థానమును గోల్పోయెను. మంగమ్మ అట్లుఁగాక ఔరంగజీబునకు లోబడి మధురఆంధ్రనాయక రాజ్యమును నిలబెట్టినది. సమయజ్ఞత చాటించి మంగమ్మ అట్లు చేయకుండినచో మధుర ఆంధ్రనాయక రాజ్యము చారిత్రకప్రపంచము నుండి నాడే తుడిచివేయఁబడి యుండును. లేదా తోడి తంజావూరి ఆంధ్రనాయకరాజ్యమునకు వలెనే ఇదికూడఁ దెనుఁగువారి చేతుల నుండి జారిపోయియైన ఉండును. మంగమ్మ రాజనీతివలనఁ, బ్రజ్ఞాదక్షతవలన మధురనాయకరాజ్యము మఱియొక యర్ధశతాబ్దమవిచ్ఛిన్నముగఁ దెనుఁగువారి యధికారముక్రిందఁ గొనలుసాగినది.

ఔరంగజీబు సేనానియైన జులిఫికారుఖాను ౧౬౯౩-వ సంవత్సరమున జింజికోట ముట్టడించుచుఁ గొంత సైన్యమును దక్షిణమున కంపెను. అప్పుడు తంజావూరి

మహారాష్ట్రప్రభువు షహాజీ దోసిలియొగ్గి మొగలులకుఁ గప్పము కట్టుట కచ్చుకొనెను. మైసూరు రాజగు చిక్కదేవరాయలు మొగలులతో సంధిచేసికొని వారి సాహాయసంరక్షణములక్రింద తన రాజ్యమును విస్తరింప నుద్యమించెను. తోడిరాజు లిట్లుచేసిన తోడనే మధురనాయకరాజ్యము నేలుచుండిన మంగమ్మ కూడ నిష్టమున్నను, లేకున్నను మొగలులకు లోబడక తప్పివదికాదు. పొరుగున నున్న మైసూరు తంజావూరురాజులు తలయొగ్గుచుండ నామెయొక్కతెయు మొగలులను బ్రతిఘటించి సముద్రమధుబిందువగుట రాజనీతి యగునా?

మొగలు సామ్రాజ్యముతోఁదన కిట్లు కలిగిన సంబంధము మంగమ్మ తినరాజ్యోపయోగమునకై వినియోగించెను. ౧౬౯౭-వ సంవత్సరమున జులుఫికారుఖాను తిరిగి దక్షిణమునకు వచ్చినప్పుడామె యాతనికి విలువయైన కానుకలనిచ్చి యాతని దోడ్పాటునఁదంజావూరు రాజిదివఱకుఁదన రాజ్యమునుండి చీలఁదీసి కొనిపోయిన కొన్ని ప్రదేశములను మఱలఁదన రాజ్యమునఁగలుపు కొనెను.

౧౭౦౨-వ సంవత్సరమున మంగమ్మ దాదుఖానను మఱియొక మొగలుసేనానికిఁ బ్రార్థనాపూర్వకమగు నొకలేఖఁ బంపెను. మొగలులకు సామంతుఁడై ఉదయారుపాళెయమును పాలించుచున్నవాఁడు విక్రమించి మంగమ్మ రాజ్యములోని కొన్ని పట్టణముల నాక్రమించుకొనెను. ఉదయారు పాళెయమురాజుచేసిన అక్రమముఁదొలఁగించి తన రాష్ట్రమునకు సదుపాయము జేయుమని మంగమ్మ దాదుఖానుని లేఖాముఖమున వేఁడెను. ఆలేఖతో మంగమ్మ ఔరంగజేబునకుఁ బంపుటకుఁగొన్ని, దాదుఖానునకుఁగొన్ని, దివానునకుఁగొన్ని కానుకలఁబంపెను. అందు ఔరంగజేబునకుఁ బంపిన వానిలో వెలగలనగలు, మణులు నుండెను. దాదుఖానున కిరువది వేలును, దివానునకుఁబది వేలును వెండిరూక లందుగలవు. దాదుఖాను వాని నందుకొని తాను స్వయముగా సాహాయ్యార్థము రాజాలసందులకుఁ జింతించుచుఁ గొంతమంది సైనికులను బంపెను. ఈ విషయమును గమనించితిమేని మంగమ్మ మొగలుసామ్రాజ్యబాంధవ్యమును మధురనాయక రాజ్యాభివృద్ధికెట్లుపయోగించినదో సువ్యక్తమగును.

మొదట ధనమును, పిమ్మట భూమిని, తుదకు జీవితమును హరించి దక్షిణాపథరాజ్యములను రూపుమాపవలయునని ఔరంగజీబు ఉద్దేశించినట్లు మనూసి చెప్పుచున్నాఁడు. ఔరంగజీబుని యిట్టి యుద్దేశమునకు మంగమ్మ యవలంబించిన పద్ధతి యడ్డు తగిలినది. మంగమ్మ యే యెండ కాగొడుగునెత్తినది. మొగలు సేనానులకు లంచములు గ్రుమ్మరించినది. తనరాజ్యమును నిర్మూలింపవలసిన మొగలు సైనికుల నామె యుక్తిచాతుర్యముచే మధురరాజ్యక్షేమాభివృద్ధికి వినియోగింపఁ గల్గినది.

మొగలు సామ్రాజ్యముతో మంగమ్మయిట్లు రాచకార్యములఁ జక్కఁ బెట్టుకొను చుండఁగా మైసూరుప్రభువు చిక్కదేవరాయలు పరభూముల నాక్రమించుటలోఁ బర్యాప్తుఁడై యుండెను. ౧౬౯౦-వ సంవత్సరము నాఁటికే ఆతఁడు కావేరి నదివఱకుఁగల శారమహాలు, సేలము భాగములను జయించెను. అటుపిమ్మట బెడనూరులో విశేషభాగము లోఁగొనెను. ౧౬౯౪-వ సంవత్సరమున జరిగిన సంధిలో చిక్కదేవరాయలంతవఱకు జయించిన భూభాగము లన్నియు మైసూరురాజ్యమునఁజేర్చి కొనుటకు నిర్ధారణ యయ్యెను. పిమ్మట చిక్కదేవరాయలు తనసేనలను మధురపై మఱలించెను. ఔరంగజేబీ సమయమున మహారాష్ట్రులతో దండాగొండి పడుచుండెను. అగుటచే మధుర రాజ్యమునకు సాయము చేయుటకుఁగాని, చిక్కదేవరాయని శిక్షించుటకుఁగాని ఆతనికి నావకాశము లేకపోయినది. సమయము గని పెట్టి చిక్కదేవరాయలు సేలము, కోయంబత్తూరుల పైనెత్తివెళ్లి

యచ్చటి స్థానిక ప్రభువుల జయించి వారిని తనకు సామంతులుగఁ జేసికొనెను. మైసూరు దళవాయి కుమారయ్య మధుర రాజ్యము లోని తిరుచునాపల్లి ముట్టడించుటకుఁ బంపఁబడెను. తిరుచునాపల్లి పట్టుకొనిగాని తిరిగి మైసూరునకుఁ బోనని కుమారయ్య యొట్టుపెట్టుకొనెను. కాని హఠాత్తుగ మహారాష్ట్రులు మైసూరుపైఁబడుటచే కుమారయ్య యొట్టుతీసి గట్టునఁ బెట్టి తిరుచునాపల్లి వీడి స్వరాష్ట్రరక్షణార్థము తిరుగుమొగము పట్టవలసి వచ్చెను. తిరిగిపోయినవారు పోఁగా మిగిలిన మైసూరుసైనికులను మంగమ్మ అతిసులభముగ నోడించెను.

మైసూరు సైనికులపీడ వదలించుకొనిన వెంటనే ఆమె తిరువాన్కూరుపై నెత్తి వెళ్ళవలసి వచ్చెను. ౧౬౨౩-వ సంవత్సరము మొదలు ౧౬౫౯-వ సంవత్సరము వఱకు మధుర పాలించిన తిరుమలనాయకుఁడు విక్రమించి తిరువాన్కూరుపై దండయాత్ర సాగించెను. అప్పటి తిరువాన్కూరు ప్రభువు భయపడి తిరుమలశౌరికిఁ గప్పముకట్టుట కచ్చుకొనెను. తిరుమలశౌరికిఁ గొంతకాలము తరువాత మధురపాలించిన చొక్కనాధనాయని కాలమున రాజ్యమునందు కల్గిన అశాంతి యవకాశముగఁ దీసికొని తనరాజధానియందు సేనల వృద్ధిపఱచుకొని తిరువాన్కూరు రాజు మధురపైఁ దిరుగఁబడుటకు వేచియుండెను. అయినను చొక్కనాధనాయని పుత్రుఁడు రంగముత్తువీరప్పనాయకుఁడు మధుర నేలుచుండఁగా నప్పుడు తిరువాన్కూరు పాలించుచుండిన ఉమ్మాయమ్మరాణి (౧౬౭౭-౧౬౮౪) తిరునల్వేణి పురమునకు స్వయముగవచ్చి వీరప్పనాయకునకు వెలలేని కానుకలనిచ్చి దాసోహమన్నది. ౧౬౮౪-వ సంవత్సరమున రవివర్మయనువాఁడు తిరువాన్కూరున కేలికయయ్యెను. ౧౬౮౯-వ సంవత్సరమునుండి మంగమ్మ మధురరాజ్యవ్యవహారములను జక్కఁబెట్ట మొదలిడెను. తోడనే రవివర్మ కప్పముగట్టుట మానెను. అగుటచే మంగమ్మ రవివర్మపైఁ గత్తిదూయవలసివచ్చెను. తిరువాన్కూరు రాజ్యమునుండి కప్పము వసూలుచేయుటకుఁ బ్రతిసంవత్సరము మంగమ్మ సేనలను బంపుచుండెను. తనపైనిటు లేటేట నెత్తివచ్చుచున్న మధురసేనలకు రవివర్మ యెదురొడ్డలేకపోవుచుండెను. ఇట్టి పరరాజపీడయేగాక రవివర్మను నిజమంత్రులపీడగూడ వేధించుచుండెను. రాజకీయవ్యవహారములనన్నిటిని తమ పిడికిళ్ళయందు చిక్కఁబట్టి మంత్రులు ఆతఁడు పెదవిమెదపనేని తిరుగఁబడుటకు సిద్ధముగనుండిరి. ప్రతిఘటించువారు లేక మధురసైనికులు తిరువాన్కూరుదేశమును దమ యిష్టమువచ్చినట్లు దోఁచుకొని యింటికి వచ్చుచుండిరి. ఏటేట నిదియొక మామూలై పోయెను. తమ రాజ్యముఖద్వారముననున్న ఆరంబొలి కనుమను బరిరక్షించుకొనఁగల్గి యుండిరేని తిరువాన్కూరున కిట్టి కోఁపిడులు ప్రతివత్సరము లేకుండి యుండును. కాని ఆ రాజ్యమున మెండుకొనియున్న అంతఃకలహము లారంబొలి కనుమను బరిరక్షించుటకు వీలులేకుండ జేసినవి. చేయునది లేక తిరువాన్కూరు ప్రజ లిట్టే బాధపడుచుండిరి.

ఇట్లుండఁగా ౧౬౯౭-వ సంవత్సరమున రవివర్మ యొక యుక్తి పన్నెను. ఆతనికి ఇంటియందు మంత్రులపీడ- బయట మధురసైనికుల పీడ. ఉపాయశాలియగు రవివర్మ యీరెండు పీడల నొక్కదెబ్బతో వదల్చుకొనుటకు ఊహచేసెను.

కప్పము రాఁబట్టుటకై మామూలుప్రకారము మధురసైనికులు ౧౬౯౭-వ సంవత్సరమున తిరువాన్కూరుపై నెత్తివెళ్ళిరి. వారిని యెదిరించువారే లేకపోయిరి. నేరుగా వారు రాజధానీనగరమగు కోర్కులము వఱకుఁ బోయిరి. అప్పుడు రవివర్మ బహుప్రమాదకరమైన ఒకపద్ధతి నవలంబించెను. మధురసైనికులతో నాతఁడు సంధిచేసికొనెను- మంత్రులను నిర్మూలించుటలోఁ దోడువచ్చిరేని వారికిఁ దనరాజ్యమునఁ గొంత

ను, కోర్కులము నగరమును ఇచ్చుటకు రవివర్మ యొడంబడిక నడపెను. ఆప్రకారమే యాతఁడు దుర్గమును మధురసైనికులఁ జేతులలోఁ బెట్టెను. వారి సాయమున మంత్రులలోఁ గొందఱిని తుదముట్టించెను. కొందఱు నచివులు పలాయనము చిత్తగించిరి. మఱికొందఱు విశేషధనము నపరాధముగ నిచ్చి ప్రాణములుదక్కించుకొనిరి.

మంత్రులపీడ ఇట్లు వదలినది. కాని రవివర్మకు సంతోషమేమియు లేదు. ఆతని రాజ్యమందలి ప్రధాన దుర్గము మధురవారిచేతులలో నుండెను. అతని ప్రాణములు, అతనిరాజ్యము, అతని సర్వస్వమును వారి యధీనమునను౦డెను. అయినను రవివర్మ చలింపలేదు. తెగువఁదెచ్చుకొని ఆతఁడు మధురసైనికులున్న దుర్గమును హఠాత్తుగ ముట్టడించెను. అదరిపాటున పైఁబడిన రవివర్మధాటికి మధురసైనికులలజడినొందిరి. ప్రాణములపై నాశపుట్టి వారు పలాయనము చిత్తగించిరి. వెన్నంటితఱిమి వారిని రవివర్మ చిత్రవధ గావించెను. మధురసేన పూర్తిగ నశించెను. ఈవిషాదవృత్తాంతము నింటికిఁ జేరవేయుటకు మాత్రము కొద్దిమంది ప్రాణములతో బయటపడిరి.

మంగమ్మ యుదివినెను. రవివర్మను తగిన విధమున శిక్షించినఁగాని నిద్రింపరాదని ఆమె శపథము పట్టెను. ౧౬౯౭-వ సంవత్సరమునఁ దన దళవాయి నరసప్పయ్యకు విశేషసైన్యము తోడిచ్చి తిరువాన్కూరు పైకిఁ బంపెను. నరసప్పయ్య గొప్ప యుద్ధముచేసి రవివర్మ నోడించెను. మధుర దళవాయి చెప్పిన సంధిషరతులకాతఁ డంగీకరించెను. బాకీయున్న కప్పము అణాపైసలతో నిచ్చివేసెను; అమూల్యములగు నాభరణములనెన్నిటినో అపరాధముగ సమర్పించుకొనెను. దళవాయి నరసప్పయ్య తిరువాన్కూరునందు పట్టుకొనిన ఫిరంగులు మధుర, తిరుచునాపల్లి కోట బురుజులపై విలసిల్లి మంగమ్మ జయమునకు సాక్ష్యమిచ్చుచుండెను.

తిరువాన్కూరు రాజుతో యుద్ధము ముగిసినదో లేదో ఇంతలో మంగమ్మ తంజావూరుప్రభువుతోఁ దలపడవలసి వచ్చెను. తంజావూరి మహారాష్ట్రప్రభువు షహాజీ మొదటినుండియు మంగమ్మతో వైరమూని కలహమునకుఁ గాలుద్రవ్వుచుండెను. మొగలుసైనికుల సాయమున నాతనిని శిక్షింపవలయునని ఆమె యూహ. కాని అట్టిసాహాయ్యము సమయమున కందకుండెను. షహాజీ ఇదికనిపెట్టి మధురరాజ్యములోని కొన్ని పట్టణములఁ బట్టుకొని సరిహద్దు ప్రదేశములను

దోఁచుకొనుచుండెను. మొక్కవోని రాష్ట్రరక్షాహితబుద్ధిగల మంగమ్మ యిదిచూచి సహింపలేకపోయినది. ౧౭౦౦-వ సంవత్సరమున నామె తన దళవాయి నరసప్పయ్యను తంజావూరు మీఁదికిఁ బంపెను. తంజావూరుసేనలు మధురరాజ్యమున గోఁపిడి చేయకుండ నాపుటకుఁ గాలిరూనునది యుత్తరభాగమున మధురదళవాయి దండు విడిసెను. కాని ఆతఁడు తంజావూరియశ్వసైనికులఁ జాకచక్యమును, ధాటిని అరికట్టలేకపోయెను. దండు విడిసి యొకచోట నుండుటకంటె తంజావూరిసేనల వెనుదగిలి యుద్ధకథనము నడుపుటయే మధురరక్షణమున కిఁక మంచిపద్ధతియని నరసప్పయ్య నిశ్చయించెను. అగుటచే నాతఁడు రెండవకంటి వానికిఁ దెలియకుండ నదినిదాఁటి తంజావూరి రాజ్యముపైఁబడి కొల్లపెట్టఁ బ్రారంభించెను. తంజావూరి సైనికులకు దిగులుపుట్టెను. వారికిఁ గాలుసేయూడని కంగారుకల్గెను అట్టి కంగారులో వారు రాజధానీనగరరక్షణము నేమరి నదిని దాఁటి యొక్కపెట్టున మధుర దళవాయి పైఁబడుటకు నూహచేసిరి. అప్పుడు నది నిండువఱదకుఁ బొంగి గట్లొరసి శరవేగమును మించి పాఱుచుండెను. తంజాపురి వారిపక్షమునఁ బెక్కుమంది సైనికులును, బెక్కు గుఱ్ఱములును నదిని దాఁటుచుండఁగనే ప్రవాహవేగమునకుఁ గొట్టుకొనిపోయెను. తంజాపురిసేన లల్లడితల్లడియై మధురసైనికులఁ జేతులలోఁ బూర్తినాశనము నొందెను. నరసప్పయ్య తంజాపురిరాజ్యమును నాశన దేవతకు విహారమందిరముగఁ జేసెను. మధురవారి విజయవృత్తాంతము దేశదేశములకుఁ బ్రాఁకిపోయెను. షహాజీ ధైర్యము పూర్తిగఁ జిటిలిపోయినది. తన ముఖ్యమంత్రియైన వాగోజీ పండితుని కాపట్యమే యీయపజయమునకుఁ గారణమని ఆతనికిఁ గోపము పేలెత్తినది. వాగోజీ పండితుని యెడ ప్రజలిదివఱకే ద్వేషము వహించియుండిరి. సమయము గనిపెట్టి ఇప్పు డాతనిని బదభ్రష్టుని జేయుటకుఁ బ్రజలు ప్రయత్నించిరి. కాని పండితుఁడిసుంతయైనఁ జలింపలేదు. షహాజీని దర్శించి యిట్లు విన్నవించెను. 'విక్రమించిన శత్రువుతో గౌరవప్రదముగ సంధిఁగూర్తును. ఒకవారముదినములు గడువుచాలును. నేనిట్లుచేయలేక పోదునేని నాపేకి నుత్తరింపుడు'.

నిస్సహాయస్థితియందున్న షహాజీ పండితున కాతఁడు కోరిన గడువు నిచ్చెను. వెంటనే వాగోజీ తనకార్యదర్శులను స్థానికవర్తకశిఖామణులవద్దకుఁ బంపి విశేషధనమును ఋణముచేసెను. వీలుచిక్కిన విధములనెల్ల ధనముపోగుచేసెను. మూఁడునాలుగురోజులలో నాతఁ డైదులక్షలరూకలను సమకూర్చెను. వానితో మధురవారి మంత్రులకు లంచములు పోసెను. దళవాయి నరసప్పయ్యతండ్రికి ధనతృష్ణ హెచ్చు. వాగోజీ యాతని కెంచరాని లంచములిచ్చెను. దానితో మధురతంజాపురిరాజ్యములకు సంధిపొసఁగెను. పండితుని మంత్రాంగము ఫలించినది. ఆతనిసంతోషము మిన్నుముట్టినది. ఆతని శత్రువులు తలలువంచుకొనిరి. తంజాపురిరాజ్యమున నాతనిపలుకుబడి ఇనుమడించినది.

ఈసంధికార్యముల నిర్వహించుటలో మధుర, తంజావూరువారు పర్యాప్తులై యుండఁగా మైసూరురాజు కావేరీ జలమునంతను దనరాజ్యములోని భూములకు మఱలించుకొనుటకై యానదిపైఁ బెద్ద యానకట్టకట్టెను. అందువలనఁ గావేరీజల మొక చుక్కయినా క్రిందికి రాకుండెను. మధుర,తంజావూరి రాజ్యములకు నీటియెద్దడికలిగి కఱవుసంభవించునను భీతిపొడమెను. క్రొత్తగాఁ బొసఁగిన సంధివలన స్నేహము నెఱపుకొనుచున్న తంజావూరు మధురప్రభువులు ఉభయులును ఏకమై మైసూరు పైనెత్తి వెళ్లుటకు యత్నపడిరి. కానిఇంతలో వర్షములు తూలగాఁగురియుటచే చిక్కదేవరాయలు కట్టినఆనకట్ట విచ్చిపోయి కావేరి యథాప్రకారముగఁ బ్రవహించి మధుర తంజాపురి రాజ్యములకు జలసమృద్ధినొడఁగూర్చెను. మైసూరురాజు చిక్కదేవరాయలప్రయత్నమిట్లు తోలు

తనే విఫలతనొందినను మధుర తంజాపురి రాజ్యములకుఁగల్గిన నూతన స్నేహమును దృఢపఱచుటకు మాత్రము సాధనమయ్యెను.

ఇంతవఱకు మంగమ్మ ఆమె తలపెట్టిన కార్యములందన్నిటియందును జయముగొనుచు వచ్చెను. మారవరాష్ట్రమనఁబడు రామ్నాదున కధిపతియైన రఘునాథసేతుపతి మధుర సామంతరాజులలో నొకఁడు. మంగమ్మ మైసూరు, తిరువాన్కూరు, తంజావూరుప్రభువులతో యుద్ధములందు తగుల్కొనియున్నప్పుడు రఘునాథసేతుపతి మధురకుఁగప్పము కట్టుట మానివేసెను. అంతటితో నూరుకొనక సాహసించి యాతఁడు ౧౬౯౮-వ సంవత్సరమున మధురానగరమునే ముట్టడించి పట్టుకొనెను, కాని మధుర దళవాయి నరసప్పయ్య యాతని ఆటలు సాగనీయక మధురరాజ్యమునుండి తఱిమికొట్టెను. ౧౭౦౦-వ సంవత్సరమున మంగమ్మ తంజాపురి ప్రభువుతోఁ బోరుచుండెను. అప్పుడు రఘునాథసేతుపతి మంగమ్మకుఁ బ్రత్యర్థియై తంజావూరివారితోఁ జేతులుకలిపెను. ఆకోపము మనమునందుంచుకొని మంగమ్మ తంజావూరి యుద్ధము సమాప్తినొందిన వెంటనే ౧౭౦౨-వ సంవత్సరమున తనదళవాయి నరసప్పయ్యను సేతుపతిపై కెత్తించెను. సంధికుదురుటచే తంజావూరిసేనలు మధురసేనలకుఁ దోడువచ్చెను. అయినను జయము సేతుపతినే వరించెను. అనేకయుద్ధములందు మధురకు జయమొనఁగూర్చిన దళవాయి నరసప్పయ్య యీ మహా అపజయము నొందుటయేగాక ప్రాణములనుగూడఁ గోల్పోయెను. బహువారములు యుద్ధయాత్రలు సల్పియుండుటచే మధురసేనలు పూర్తిగ నలసియుండెను. మధురసేనకంటె మారవబలము శక్తిమంతమైయుండెను. మధురపక్షమున నున్న బలము మధుర, తంజావూరు సేనల కూటమి. మారవపక్షమునం దేక రాష్ట్రమునకుఁ జెందిన బలము మాత్రమేగలదు. కావుననే మారవసైనికులైక్యతగల్గి యేకతానమైనశక్తినిజూపిరి. కాగా ౧౭౦౨-వ సంవత్సరమున సేతుపతి మధుర రాజ్యమునుండి చీలిపోయి రామ్నాదును స్వతంత్రముగఁ బరిపాలింపఁ దొడఁగెను. మంగమ్మ సేతుపతిని జయింపలేకపోయెనని ఒప్పుకొనకతప్పదు.

అయితే అంతమాత్రమున ఆమె ప్రతిభ కేమియు లోపము లేదు. ఆమె రాజ్యఖలీనము బట్టునరికి మధురనాయకరాజ్యము విషమస్థితిలోనుండెను. తన శక్తిసామర్థ్యములను, రాజనీతిని నుపయోగించి ఆమె రాజ్యవిచ్ఛిత్తి నరికట్టినది. ఒకవంక మొగలులు; మఱియొకదిక్కున తంజావూరుప్రభువు; వేఱొకప్రక్క మైసూరు రాజు; మఱియొకదెస తిరువాన్కూరు ఏలిక; వేఱొండువంక మారవదేశాధిపతి చుట్టుముట్టి పంచాగ్నులవలె నామెను బాధిరి. తెలివిగలిగి యామె మొగలులతోఁ జెలిమి సలిపి మిగిలినవారి నొక్కొకరినే వదలించుకొని వచ్చినది. ఇందామెకు దళవాయి నరసప్పయ్య కుడిభుజమువలె సాయపడెను. ఆతని చావుతో నామెకుఁ గుడిభుజము కూలిపోయినట్లయ్యెను. అగుటనే సేతుపతి తలయెత్తగల్గినాఁడు. బహువారములు జైత్రయాత్రలుసల్పి విసిగి వేసారి నాయకుని గోల్పోయి నిస్సహాయస్థితియందున్న మధురసేనలను 'బ్రహ్మాస్త్రో బ్రహ్మ' మీఁద నోడించినాఁడు.

మంగమ్మ మతసహనముగలది. ఆమె రాజ్యమున హిందువులు, క్రైస్తవులు, మహమ్మదీయులు నుండిరి. ఆమె సమకాలికులగు తంజావూరుప్రభువును, మారవదేశాధిపతియుఁ గ్రైస్తవమతబోధకులను, ఆమతము స్వీకరించినవారిని విద్వేషించి పీడించుచుండువారు. కాని మంగమ్మ యట్లుఁగాక విశాలహృదయముతోఁ గ్రైస్తవులయెడ సమరసభావముఁజూపెను. మహమ్మదీయమతము నెడఁగూడ నామె సహనభావము వహించెను. ౧౬౯౨, ౧౭౦౧-వ సంవత్సరములందామె మసీదులకు భూదానములు చేసినటు లామె వేయించిన శాసనములు చెప్పుచున్నవి. ఆమె హిందువులకుఁ జేసిన దానధర్మముల

కంతుపంతు లేదు.

ఆమె దానగుణము మెచ్చఁదగినది. దేవాలయముల కామె చేసినదానములను శాసనములు ఘోషించుచున్నవి. ఆమె రోడ్లు వేయించినది; సత్రములు కట్టించినది; చావడులు నిర్మించినది; రోడ్ల ప్రక్క చెట్లు నాటించినది; మార్గస్థుల ఉపయోగార్థ మామె యక్కడక్కడ విశ్రామశాల లేర్పఱచినది; చలివేంద్రలు పెట్టించినది. అన్నదానసమాజమున కామె ౧౭౦౧-వ సంవత్సరమున భూమిని దానముచేసినట్లు శాసనమొకటి చెప్పుచున్నది. ఆమె పెక్కు అగ్రహారములిచ్చినది. ఉయ్యాంకొండ కాలువగట్టున ౧౬౯౨, ౧౭౦౮-వ సంవత్సరములందామె వేయించిన శాసనములు వ్యవసాయాభివృద్ధి యందు, నీటిపాఱుదలయందు నామెకుఁగల శ్రద్ధను వెల్లడిచేయుచున్నవి- నాఁటి మైసూరురాజగు చిక్కదేవరాయల పిసినారితనమును, మంగమ్మ దానశీలమును ప్రజలు కథారూపముగ నేటికిని స్మరించుచుందురు.

క్రీస్తుశకము ౧౨౬౦ నుండి ౧౨౯౫-వ సంవత్సరము వఱకు ముప్పదియైదు వర్షములు కాకతీయాంధ్రసామ్రాజ్యమునకు నియంత్రియై కార్యకల్లోలములఁగలఁకఁదేర్చి రాజకీయవిషమపరిస్థితులఁ జక్కఁబఱచి సుస్థిరమైన రాజ్యమును దౌహిత్రుఁడు ప్రతాపరుద్రున కప్పగించి దివంగతురాలైన ఆంధ్రరమణీమణి రుద్రమ్మకువలెనే క్రీస్తుశకము ౧౬౮౯ నుండి ౧౭౦౬-వ సంవత్సరము వఱకుఁ బదునెనిమిది వర్షములు మధుర ఆంధ్రనాయకరాజ్యమునకుఁ బ్రభ్వియై రాజ్యకల్లోలములఁ గలఁకఁదేర్చి రాజకీయవిషమపరిస్థితులఁ జక్కఁబఱచి సుస్థిరమైన రాజ్యమును పౌత్రుఁడు విజయరంగచొక్కనాథున కప్పగించి మంగమ్మ దివంగతురాలైనది.

తమిళము ప్రధానభాషగాఁగల దేశమునకుఁ బాలకురాలయ్యు ఆంధ్రరమణి మంగమ్మ తానువేయించిన శాసనములలో విశేషభాగము తెనుఁగుననే వెలయించెను. మంగమ్మ ఆత్మభాషాభిమానము వలన నాఁడాతమిళభూభాగమునందాంధ్రము రాజభాషగా విలసిల్లినది. విదేశమునందుంటినిగదాయని ఆమె స్వభాషను మఱువలేదు. మంగమ్మ చూపిన స్వభాషాభిమానమును జ్ఞప్తియందుంచుకొని ఉచితజ్ఞులగు ఆంధ్రులు సీమలుగాని సీమలయందు వలస నెలకొనినను స్వభాషను విస్మరింపకుందురుగాక!

ఆంధ్రజాతికిఁ బేరు పెంపులు వెలయించు రమణీమణులలో నొకతెయైన మంగమ్మ జీవితచరిత్ర నుండి మనము నేర్చుకొనవలసిన ఉత్కృష్టమగు నీతిపాఠ మిదియే.

'వదిన పాతికకు ఇంకో పాతిక వేసి అతని చేతిలో పెట్టింది.'

వదిన - గొలుసు

[చిన్న కథ]

రచయిత :

ద్రోణంరాజు నరసింహారావు

అది జ్యేష్టమాసం. మిట్టమధ్యాహ్నం. నిప్పులు గక్కుతోంది యెండ. ఇట్టి వేడి యెన్నడూ యెరుగమన్నారు ముసలివాళ్ళందరూ. గాడుపం టేగాడుపా! జనం నాలుగు వైపులా మృత్యువుతో ఆడుతున్నారన్న మాట. నేల కాలిన పెనంలా మాడిపోతూఉన్నది. ఇంటిలో నుండి బయటకురావడం అంటే మృత్యుముఖానికి తిన్నగా వెళ్ళడమే

ఈసమయాన్నే తన మోటారును నడుపుకుంటూ గాలిలో యెగిరి పోతున్నాడు- ఆబీడీల కార్ఖానా యజమాని. ఆ కార్ఖానా అంటే సామాన్యమైన దనుకుంటారేమో- కాదు- దానికి ఇండియాలో చాలా గొప్ప పేరుంది... సుశీల్ బాబు ...ఇదే ఆతని పేరు.

'ఆహా, అదృష్టంకూడా ఎంత గొప్పది! ఇదివరలో నే నెక్కడుండేవాడిని, ఇప్పు డెక్కడున్నాను! వాళ్లు ఎక్కడుండేవాళ్ళు! ఇప్పు డెక్కడున్నారు! వదిన ఎంత మంచిది! ఈస్థితికి వచ్చినప్పటికి ఆ గొలుసును అమ్ముకోలేదే!! ఆ గొలుసు మూలకంగానే ఈవేళ మేము కలుసుకోగలిగాము. సరే, ఆఖరుకు ఆయన ఉండేదెక్కడ ? ఆయనకు నౌకరీఊడిందనీ, మళ్ళీ నౌకరీ దేవుల్లాటల్లో ఒక్కనరం అయిపోయారనీ, చప్పిదవళ్ళుపడ్డాయనీ, ముక్కుమూరెడయిందనీ, కళ్ళు గుంటలుపడి భయాన్ని గొలుపుతున్నాయనీ, తాను గడ్డి అమ్ముకొని నాలుగుడబ్బులు తెచ్చుకుంటూ అందులోనే ఇద్దరం కాలక్షేపంచేస్తున్నామనీ చెప్పింది వదిన. 'అయ్యో! వాళ్ళ కట్టిస్థితి వచ్చినది! ఆయనను ఈరూపంలో గుర్తుపట్టగలనా ? భగవాన్ ! ఈవదిన యింతకుముందే నాకు అగుపడిన యెంత బాగుండేది ?

'ఇంతజోరుగా మోటారుతీసుకు పోతున్నా! ఎక్కడకో నాకే తెలియదు. ఆయనను ఎక్కడని వెతకను? యెక్కడదొరుకుతాడు? నేనైతే......'

అకస్మాత్తుగా పడిందతని దృష్టి ఒక బాటసారిమీద. బక్కచిక్కినశరీరం, చినిగినగుడ్డ, చింకిజోడు, అడుగు లెక్కపెడుతూ నడవడం ! అంతే, అతడు చప్పున బ్రేక్ వేశాడు. కారాగింది. బాటసారి ఉలిక్కిపడి రెప్పవాల్చకుండా చూడసాగేడు. కారునుండి దిగాడు సుశీల్. బాటసారిని ఎగాదిగా పారజూడ నారంభించాడు. భయంచేత ఆబాటసారి వెనక్కి వెనక్కి తొలగ మొదలు పెట్టేడు. పాపం, భయంవేసింది ! బీదవాళ్ళని అకుగడుక్కీ వేధిస్తూ ఉండేది భయమేగా! 'అన్నయ్యా! అన్నయ్యా!! నేను మిమ్మల్ని చాలాకష్టపెట్టేశాను, అన్నయ్యా!!!'' అన్నాడు పట్టరాని సంతోషంతో సుశీల్.

ఇద్దరూ సయానా అన్నదమ్ములే!

వారికథ ఇది—

* * *

''ఇదిగో, వదినా! నేను చూస్తున్నాను, ఇంక యీయింటిలో నిర్వహించడము కొంచెం దుర్భరంగానే ఉండేలాగున్నది. మమ్మల్ని గురించి

నీకుకూడా అనవసరంగా విరోధం వస్తోంది.''

"ఏమిచేస్తాం, బాబూ! ఆయన స్వభావమే ఇట్లాఅయిపోయింది.''

"కాదు వదినా! మరీ అంధ కారం అయిపోతోంది. ఈయింట్లో అశాంతికి కారణం మేమే. ఇంట్లో యెప్పుడూ శాంతి ఉండేలాగున చెయ్యాలి.''

"చూడు, సుశీల్! నేను వచ్చేటప్పటికి నువ్వు కేవలం పిల్లవాడివి. నిన్ను కొడుకులాగున పెంచాను. నువ్వున్నూ నన్ను తల్లిగానే భావిస్తూవచ్చావు. ఇటువంటప్పుడు మీరంతా యింట్లోనుండి వెళ్ళిపొమ్మనినే నేముఖంపెట్టుకుని అనకలుగుతాను! ఆయన అంటారు. అంటే అననీ, నాతోనే అంటున్నారుగా. సాగినంతవరకు సాగనీ-''

సురేశ్‌బాబు సుశీల్‌బాబు యిద్దరూ అన్నదమ్ములు సయానా. సురేశ్ ఇంటరువరకూ చదివాడు. భీమాకంపెనీలో నౌకరీచేస్తున్నాడు. సుశీల్ తన అన్నమూలాన్ని యెక్కువ చదువలేక పోయాడు. సురేశ్ సంపాదించి తెచ్చి తనభార్యకిచ్చేవాడు. ఆమె, సుశీల్ యిద్దరూ ఆ తెచ్చినదానితో సంసారం గడిపేవారు.

సురేశ్‌కి పిల్లా పీచూ సున్న. కాని అపరకుచేలుడు. సుశీల్. ఇతనికున్నారు పావుడజనుమీద ఇంకా ఒక ఒక్కవే.

వదిన ఆపిల్లకాయల్ని లాలిస్తూ ఉంటుంది. వాళ్ళకు పెట్టడం, పొయ్యడం అంతా ఈమెయే. సుశీల్ భార్యయింట్లో వంటచేసి పెట్టేదందరికి. ఇదే వాళ్ళిద్దరి కార్యక్రమం.

* * *

"అనేకసార్లు చెప్పా—వాళ్ళని వెళ్ళిపొమ్మని చెప్పమని—ఇక్కడ ఊరికే బేవార్సుగా ఏమన్నా ఉందా? మొదట్లో యిద్దరుండేవాళ్ళు. ఇపు డారుగురయారు. శాబాసు! ఆరుగురికా, ఖర్చు! ఉహు- నా వల్లకాదు. అయితేమాత్రం యెందుకిస్తా? తాతముత్తాతలేమయినా దాచపెట్టి పోయారా? నీతో వేయి సారులుచెప్పాను. కాని నువ్వుమాత్రం ఏమీ అనడమేలేదు- చెప్పు, వెళ్ళగొడుతావా లేదా? ఈ వేళ-' ఆమె యేమీ మాట్లాడిందికాదు.

"సరే, తెలుసుకున్నా- నే నింకా కొంచెం ముందుకు పోవాలి. సరే ఇదీ బాగానేఉన్నది. చూడూ, ఈరోజు యింట్లో ఖర్చంతా బంద్. వాడిపక్షాన్ని ఉంటున్నావు గనుక నువ్వుకూడా వాడినే అడిగితిను.'' అన్నాడు సురేశ్ పళ్ళుపటపట లాడిస్తూ.

"నే నెవరిపక్షం ఉండను. కాని న్యాయపక్షాన్నిమాత్రం తప్పకుండా ఉండితీర్తా. సుశీల్ నౌకరులా రాత్రనక పగలనక బజారుపనులన్నీ చేస్తున్నాడు. మొదట్లో యీపని కోసం నౌకరుండేవాడు. వాడిని తీసిపారేశాము. ఇంట్లో అతని భార్య ఇంటిపనంతా చేస్తోంది. ఇంతకుముందు ఆచోట వంటలక్క ఉండేది. వాళ్ళిద్దరూ ఊరికే తేరగా ఏమీ తినడంలేదు. పోనీతింటున్నారే అనుకుందాము. అయితే మాత్రం ఏమి? పరాయులుకారుగా! మీవాళ్ళేగా! ఆఖరుకు మీరిద్దరు ఒక్కమ్మకడుపున పుట్టినవారేగా! ఇంక ఆపిల్లలా? వాళ్ళుమాత్రం పరాయివాళ్లకు చెందారా? ఎప్పుడైతే ఆ........

"ఓసీ-'' కోపంతో చూస్తూ- "నాకే చెప్పవచ్చావ్! అట్టే కాదన్నావా అంటే నేనుకూడా దారి పట్టవలసి ఉంటుంది.'' అంటూ పాంకోళ్ళు టిక్కుటక్కుమనిపించుకుంటూ బయటకు వెళ్ళిపోయాడు సురేశ్.

ప్రక్కగదిలోనే కూర్చున్నది సుశీల్ భార్య ఇదంతావింటూ. ఇతరరోజులలో ఇటువంటి మాటలు వినిచాలా విలపిస్తూ ఉండేది. కాని యీవేళ ఆమెలో ఒక విచిత్రమైన మార్పుకనుపించింది. ఇప్పుడు ఆమె ముఖంమీద ఆత్మగౌరవం, ఆత్మసన్మానం కావలసినంత చిలకరించాయి. తక్షణం సుశీల్‌ని పిలిచింది. సంగతులన్నీ చెప్పేసింది.

సుశీల్ కేవలం పసికందుమాదిరి ఏడవడం మొదలుపెట్టాడు.

"ఛీ, ఏడుస్తున్నారేమిటి?'' అన్నది, భార్య—"ఏడవడం ఆడవాళ్ళపని. మీరు మగవారు. ప్ర

యత్నం చెయ్యాలి, ఉపాయంచూడాలి.'' అన్నది. కాని అత డూరుకోలేదు. ఓదారుస్తూన్న కొద్దీ ఏడ్చేవానికి ఏడుపు మరీ యెక్కువౌతుందిగా! వెక్కెళ్ళువచ్చేదాకా యేడిచాడు. ఓదార్చగా ఓదార్చగా చివరకు ఊరుకున్నాడు. భార్య ఒక బంగారపు గొలుసుతీసి యిచ్చింది. ఇదొక్కటే ఆమె పుట్టింటి సంపత్తి. ''పోయి దీనినమ్మి రూపాయలు తెండి.'' అని చెప్పింది.

''ఆరూపాయలతో ఏమవుతుంది?'' అని అడిగా డతడు వెక్కి-వెక్కి యేడుస్తూ.

''చాలు, రూపాయలు తీసుకు రండి, తరువాతపని నేనుచేస్తా.''

అతడు వెళ్లాడు.

దారిలోనే వదిన కనుపడినది. బహుశా ఆమె యీసంగతులన్నీ వింటూనే ఉన్నదేమో!, ''దీనిని తీసుకొని ఎక్కడకు వెళ్ళుచున్నావు సుశీల్?'' అని ఆమె అడిగింది.

దాపరికం ఏమీలేకుండా సంగతంతా చెప్పేశాడు సుశీల్‌బాబు. వదిన నచ్చచెప్పడం ప్రారంభించింది. కాని యెన్ని చెప్పినా సుశీల్ ససేమన్నాడు.

''సరే, నీ కిప్పు డెన్నిరూపాయలు కావాలి?''

''ఈవిషయము అడిగిచెపుతా''నని తత్తరపాటుతో అతడు జవాబిచ్చాడు.

వదినదగ్గరకు తిరిగివచ్చాడు. మళ్ళీ పాతికరూపాయలు కావాలన్నాడు.

వదిన పాతికకు ఇంకోపాతిక వేసి అతని చేతిలో పెట్టింది. సుశీల్ గొలుసు యివ్వబోయాడు. ఆమె గట్టిగా కోపపడింది.

''నేను వేరుకాదు వదినా! నువ్వుచేసిన ఉపకారాలు మరచిపోతానా? కృతజ్ఞతతో ఉన్నాను. ఎప్పుడూ ఉంటాను. కాని నువ్వు గొలుసు తప్పకుండా ఉంచుకోవాలి.' అన్నాడు.

ఇంకా ఎన్నో మాట్లాడారు. తుదకు గొలుసు కుదువగా ఉంచుకోక తప్పినదికాదు.

అంతే, సుశీల్ ఆరాత్రే బయలుదేరాడు పిల్లాజల్లా సహితంగా, ఇంటికిఅయిదుక్రోసులదూరంలోనే ఉన్నది ఒక పెద్దపట్టణం. అక్కడ యిల్లొకటి బాడుగకు తీసికొన్నాడు.

నాలుగురోజులు గడిచాయి. తరువాత ''ఇలా కూర్చుంటే సాగేదెల్లా''గన్నది భార్య.

సుశీల్ చిరునవ్వుతో జవాబిచ్చాడు ''ఏమిచెపుతే అదిచేస్తా''నని.

''బజారునుంచికొంచెం పుగాకు తెండి, కొద్దిగా తునికాకుకూడా. మీరీమాత్రం చేస్తేచాలు. మిగతా పనంతా నేనే చక్కపెట్టుకుంటా.''

పిల్లలు పుగాకు, ఆకులు తయారుచేయసాగారు. ఇద్దరూ బీడీలు చేస్తూఉండేవారు. సాయంకాలానికి అతడు యిల్లిల్లూతిరిగి అమ్ముకొనివచ్చేవాడు. చూస్తూచూస్తుండగానే అతనికే తనబీడీలప్రచారం వల్ల ఆశ్చర్యం కలుగ నారంభించింది. ఈబీడీలు చాలామంది రుచి మరిగారు. అత డమ్మడానికి వెళ్లేసరికల్లా బజారులో కొంతమంది తనకొరకు డబ్బుపుచ్చుకుని ఎదురుచూస్తూ ఉండేవాడు. కార్యసాఫల్యానికి అతనికి చాలా ఆనందం కలిగింది. జనులలోని ఆసక్తిచూచి దుకాణదారులుకూడా అతని బీడీలను దగ్గరఉంచుకొనసాగారు. మరికొన్నాళ్ళకు దుకాణదారులు కొంత అడ్వాన్సుతో సహా అతనిగుమ్మం కాచుకొని ఉండడము దృష్టిగోచరమయ్యేది. ఉత్పత్తికంటె ఖర్చు అపరిమితంగా పెరిగిపోయింది. అప్పుడు అతడు చాలామంది నౌకర్లను పెట్టుకోవలసి వచ్చినది.

* * *

వ్యాపారంలోనే లక్ష్మి ఉండేది. సుశీల్ అంటె యిపుడు సుశీల్‌గా లేడు. ఆపట్టణంలోనే అతని దుకాణాలెన్నో నడుస్తున్నాయి. ఇందుకోసం ఒక కార్ఖానాకూడా వెలిసింది. అందులో వేలకొలది పనివాళ్ళు పనిచేస్తున్నారు. దాదాపు పెద్దపెద్ద పట్టణాలన్నిటిలోను అతని ఏజెన్సీలు తెరువబడ్డాయి. ఇంత అయినప్పటికీ అతని పరివారంలో మార్పుఏమీ కలుగలేదు. ఇంకా ఆరెండు ప్రాణాలూ చమటోడ్చి పనిచేస్తూనే ఉన్నాయి. పిల్లకా

యలుమాత్రం చనువుగా ప్రవేశించారు.

* * *

సుశీల్‌బాబు కార్ఖానా మేనేజరు యింటిలో అతని గుఱ్ఱంకోసము గడ్డిఅమ్ముకునే స్త్రీ ఒకతె చాలా రోజులనుంచి గడ్డి వేస్తూఉన్నది. ఏవో కొన్ని డబ్బులు దొరికేవి. అవి తీసుకువెళ్లిపోయేది. ఆనాడుకూడ ఆమె యథాప్రకారంగా గడ్డితీసుకు వచ్చింది. మేనేజరు తనదర్వాజా నానుకుని కూర్చున్నాడు. డబ్బులు యిచ్చేసమయంలో—గడ్డి వేసే స్త్రీ తొడుగుకున్న చినిగిన చొక్కాలోపల యేదో తళుకు తళుకుమని మెరుస్తూ ఉండడం అతని కంటపడింది. అతడు దానిని నిదానించి పరికించాడు—అదొక బంగారపు గొలుసు—"ఎక్కడ దొంగిలించుకొచ్చావ్ యీగొలుసు?" అని క్రిందనుంచి పైవరకు తేరిపారచూస్తూ గద్దించాడు.

ఆమె తొణకలేదు. బెణకలేదు. ఏమీ పలుకలేదు— కన్నీటిచుక్కలుమాత్రం నాలుగు జారిపడ్డాయి. అతడు పట్టుపట్టాడు. మాటిమాటికి బెదిరింప నారంభించాడు. ఆమె మెల్లగ జారసాగినది. ఆమె కంగారుపడడం చూచాడు. సాహసం హెచ్చైంది. అంతే— తన కార్ఖానాలోనుంచి కొంతమందిని కేకవేశాడు. అంతా ఏకమై ఆమెను పీడింపసాగారు. పాపం ఆమనిషి కష్టంలో చిక్కుకున్నది. ఏమీ మారుపలుకనేలేదు— ఒకడు గొలును లాగుకున్నాడు. గొలుసు తెగి చెల్లాచెదరైంది. ఇంకొకడు ఆ గుళ్ళన్నీ యేరి మేనేజరు చేతిలో పెట్టాడు.

నియమానుసారం అంతా కలిసి ఆమెను తీసుకుని వెళ్లారు యజమానిదగ్గరకు.

* * *

సుశీల్ తనభార్యతో రెండవ అంతస్థులో తన అన్నగారి క్రూరత్వం, ఇంటినుండి వెడలగొట్టడం, ఆనాటి ముచ్చట్లు మాటలాడుతూ ఉన్నాడు. అకస్మాత్తుగా బయట గల్లంతు వినపడినది. అతడు మేడమీది వరండాలోనుండి తొంగిచూచాడు. కార్ఖానావాళ్ళు కొంతమంది ఒక స్త్రీచుట్టూ మూగి వస్తూ ఉండడం— ముందు ముందు మేనేజరు— కనపడ్డాడు.

సుశీల్ క్రిందకు దిగివచ్చాడు.

"ఇది గడ్డి వేసేమనిషి"—అని మేనేజరు గొలుసులోని గుళ్ళు సుశీల్ చేతిలో పెట్టి వికటంగా "చాలారోజులనుండి యిది నాదగ్గర గడ్డి వేస్తూఉన్నది. ఇదిగో, చూడండి, యీగొలుసు, ఇది నాభార్యది. ఈవేళ ఇది దొంగిలించింది. నా అదృష్టం బాగుండపట్టి పట్టుబడింది." అంటూ ఉపన్యసించడం సాగించాడు.

"బాగానేఉందే! గడ్డి వేసేదానికేనా యీపని!" అంటూ అంతా అరిచారు—

సుశీల్ ఒక్కసారి ఆగడ్డిమనిషి వైపు చూచాడు— మళ్ళీ చూచాడు, ఇంకా చూచాడు, యింకా బాగా తేరిపారచూచాడు. ఆమె ఒక పర్యాయం ఆగొలుసుగుళ్ళని, తరువాత తనను చూచుకోడం చూచాడు— ఆమెను బాగా పరకాయించాడు— అతనిముఖమంతా ముచ్చెమట్లు కమ్మాయి—

"మంచిది, మీరందరూ యిపుడు వెళ్ళండి—మరల పిలిపిస్తాను." అని మాత్రం ఎటులనో అనగలిగాడు సుశీల్ గద్గదకంఠంతో—

అందరూ వెళ్లిపోయారు వాళ్లల్లో వాళ్లేదో అనుకొంటూ. ఇంతవరకూ సుశీల్ భార్య వెనుకఉండి అంతా వింటూఉన్నది— అంతా చూస్తూనేఉన్నది— అకస్మాత్తుగా ఎదుటకొచ్చింది— వచ్చిరావడంతోనే ఆమె ఆగడ్డిమనిషి కాళ్లమీదపడి నమస్కరించింది—

మరి సుశీల్ బాబు ?

ఆంధ్రప్రశస్తిప్రస్తావన

ఆంధ్రకీర్తి

ఆంధ్రశబ్దము అతిప్రాచీనమైనది. వేదోదాహృతమైనది. ఐతరేయోపనిషత్తునం ప్రశంసింపబడినది. శ్రీమద్వాల్మీకిరామాయణమున కిష్కింధాకాండమునందు పేర్కొనబడినది. మహాభారత సభాపర్వమున స్తుతింపబడినది. అందుచే ఆంధ్రులు ప్రాచీనార్యసంతతిలోనివారు. వారు ఆర్యనాగరికత, భాషావిజ్ఞానవైదుష్యములందు, సముచితస్థానము గల్గియుండిరనుటకు, పెక్కు నిదర్శనములు గలవు. క్రీస్తుశకమునకు కొన్నిశతాబ్దులకు పూర్వమే, ఆంధ్రవిష్ణువు కృష్ణానదీతీరస్థమగు, శ్రీకాకుళమును రాజధానిగ జేసికొని, పరిపాలించి ఆంధ్రరాజ్యస్థాపనకు మూలపురుషుడై విలసిల్లెను. అటుపిమ్మట గౌతమీపుత్ర శాలివాహనుడు అమరావతి చెంత ధరణికోటయను నామాంతరముగల ధాన్యకటకమును ముఖ్యపట్టణముగ స్థాపించుకొని, కృష్ణా గోదావరీ మధ్యభాగమునంతయు నాక్రమించి, ఆంధ్రజయపతాకమును నాటెను. అంతకు పూర్వమే దక్షిణాపథమును, ఉత్తరదేశమును క్రమక్రమముగ వ్యాపించి శ్రీముఖుడను ఆంధ్రరాజు మౌర్యచక్రవర్తిని జయించి, పాటలీపుత్రమును రాజధానిగ నిడుకొని, ఆంధ్రసామ్రాజ్యసింహాసనము నధిష్ఠించి భారతవర్షమునకు సార్వభౌముడై ౪౫౦ యేండ్లు ఏకచ్ఛత్రాధిపత్యమున పరిపాలనగావించిన వంశమునకు మూలపురుషుడై ఆంధ్రయశశ్శ్రీని దిగంతముల వ్యాపింపజేసెను. బళ్లారి మండలమున, పంపాసరోవరప్రాంతమున విజయనగరమును రాజధానిగావించి, దిగ్విజయయాత్రలను సాగించి 'దేశభాషలందు తెలుగులెస్స'గా నేలిన ఆంధ్రచక్రవర్తియు, మహావిద్వత్కవియునగు శ్రీకృష్ణదేవరాయల సామ్రాజ్యపరిపాలనాధురంధరత్వము, కవితాపోషణము ఆంధ్రజాతీయౌన్నత్యమునకు కీర్తిదాయకములయ్యెను. శ్రీకాకుళము, కళింగపట్టణము, శ్రీముఖలింగక్షేత్రము, అమరావతి, వేంగీనగరము, విద్యానగరము, ఏకశిలానగరము మున్నగు మహాపట్టణములెన్నియో ఆకాలమున విలసిల్లి, విశ్వకళాస్థానములై, విజ్ఞానప్రబోధకములై, విదేశీయాత్రికుల మన్ననలతో, లోకవిఖ్యాతి వడసినవి. మధ్యయుగమున, వేంగీచాళుక్యుల బలపరాక్రమములు, పల్నాటి వీరుల పౌరుషము, క్షత్రియ ప్రభువుల త్యాగతేజము, కమ్మవంశీయుల కదనపాండిత్యము, వెలమవీరుల ధైర్యసాహసాదులు, రెడ్డియోధుల సమరసన్నాహములు, మంత్రివర్యుల మంత్రాంగతంత్రములు, సేనానాయకుల యుద్ధనైపుణ్యము, ఆనాటి యాంధ్రకౌశలమునకు, పరిపాలనాసమర్థతకు, రాజకీయ పరిజ్ఞానమునకు పరమనిదర్శనములైనవి.

నిజామురాష్ట్రము

అందు నిజాంరాష్ట్రమునకు సంబంధించిన అధ్యాయముకూడ ముఖ్యమైనదే. మొట్టమొదట, శాలి

రచయిత:

శ్రీ కో. వెం. రా. ల. నా. శర్మ.

వాహనులు, రాష్ట్రకూటులు రాజ్యపాలన జేసిరి. చాళుక్యవంశీయులుకూడ, కల్యాణపురమును రాజధానిగ జేసికొని, ఆంధ్రప్రతిభాసంపదలను సంరక్షించిరి. ప్రోలరాజు, గణపతిదేవుడు, ప్రతాపరుద్రుడు, రుద్రమదేవి చక్రవర్తులు ఓరుగల్లు సామ్రాజ్యమును దేదీప్యమానముగ నేలిరి. వీరిలో రుద్రమదేవి రాజ్యపాలనాకౌశలము, ప్రతాపరుద్రుని ధైర్యస్థైర్యపాండిత్యములును ప్రశంసనీయములైనవి. సింగమనాయకుడు, అనపోతనాయకుడు, దాచానాయకుడు, రుద్రసేనాని, బ్రహ్మసేనాని మున్నగు సేనాధిపతుల బాహుబలసంపన్నత, శౌర్యధైర్యాదికములు చరిత్రాత్మకములైనవి. కాకతీయుల తర్వాత స్థాపితమైన, విజయనగర సామ్రాజ్యమునకు పునాదియగు ఆనెగొంది నిజాము రాజ్యములోని రాయచూరు జిల్లాలోనిది. మరియు శ్రీకృష్ణదేవరాయలు, తెలింగానాయందలి కొన్ని దుర్గరాజములనుకూడ జయించిరని శాసనాదులవల్ల వెల్లడియగుచుండుటచే ఆ మహాచక్రవర్తి పాదధూళిచే ఈ రాష్ట్రముకూడ పవిత్రవంతమైనదనుట నిక్కువము. తదుపరి ఈ రాష్ట్రమును పాలించిన గోలకొండ పాదుషాలకాలమున ఆంధ్రులు కీర్తనీయమగు ప్రతిభను గడించిరి. తానీషా పరిపాలనమునందు, అక్కన్న మాదన్నలు ప్రధానమంత్రి, సేనాధిపతులై, రాచకార్యనిర్వహణమంతయు వారేవహించిరనుట, అతిశయోక్తి కాదు. హనుమకొండలోని వేయిస్తంభముల దేవాలయము జూచినను ఓరుగల్లు కోటలోని నిర్మాణముల గాంచినను, పాకాల రామప్పగుడుల దర్శించినను ప్రాచీనాంధ్ర తేజోవిభవమును గాంచగలరు. ఇవిగాక అయినవోలు, కొలనుపాక, దేవగిరి, నల్లగొండ, పానుగల్లు, పిల్లలమర్రి, ఖమ్మంమెట్టు, భువనగిరి, దేవరకొండ, వేములవాడ, పాల్వంచ మున్నగు తావులందుగల బలవత్తరమైన కోటలు, కందకములు, జీర్ణదేవాలయములు, శిథిలశాసనములు రూపుమాయుచు దైన్యముతో తమ తొల్లింటి ప్రతిభను చాటుచున్నవి. గద్వాల, వనపర్తి, దోమకొండ, జటప్రోలు, పాల్వంచ మున్నగునవి ఆంధ్రసంస్థానములై, పూర్వవైభవమును గోల్పోయినను చిరస్మరణీయములైనవి. అందు పాల్వంచసంస్థానము ఓరుగల్లు సామ్రాజ్యమునకు పూర్వమునుండియు ఆంధ్రప్రభువర్యులచే స్వాతంత్ర్యస్వేచ్ఛలతో పాలింపబడుచు, ప్రతాపరుద్రచక్రవర్తిచే అశ్వారాయబిరుదమును బడసి పౌరుషపరాక్రమములకు ప్రసిద్ధిగాంచెను. బిరుదుచిహ్నముగ రచింపబడిన అముద్రితగ్రంథమగు అశ్వారాయప్రబంధము లభించి శోధింపబడెనేని ఈ సంస్థానచారిత్రకప్రశస్తి బయల్పడగలదు. ఆంధ్రచారిత్రకచిహ్నము లింకెన్నియో ఈ రాష్ట్రగర్భమున దాగియున్నవనుట సత్యము. ఇవన్నియు ఆంధ్రసామ్రాజ్య ప్రాచీనవైభవముల వెల్లడించగలవు.

ఆంధ్రభాష

ఏతద్దేశీయులచే భాషింపబడునది గనుక ఆంధ్రభాషనా బరగుచున్నది. ఆంధ్రదేశాంతర్గతమైన 'త్రిలిఙ్గ, తెలింగానా' చారిత్రకశబ్దభవములగు 'తెలుగు, తెనుగు' అనికూడ ఆంధ్రభాషకు పర్యాయపదములుగ పేర్కొనబడుచున్నవి. ఈభాష వివిధరూపములనగా కవితాగానకళావిజ్ఞానాది సారస్వతములచే నారాధింపబడుట కతన వాఙ్మయముగా పరిణమిల్లుచున్నది. ఆర్యభాష, దేవభాషయగు సంస్కృతజన్యము. దేశభాషలలో అతిమృదువైనది. అతిమధురమైనది. 'దేశభాషలందు తెలుగు లెస్స' యని పేరు గాంచినది. 'Italian of the East' అని పాశ్చాత్యఖండములలోని 'ఇటలీ' భాషవంటిసొంపు కల్గినదని వాకొనబడినది. ఇది సుమారు ౧౬౦౦ సంవత్సరములపాటు రాష్ట్రభాషగాను, సామ్రాజ్యభాషగాను విలసిల్లి భరతఖండమందున్న ముఖ్యభాషలలో మూడవదిగా గణనకెక్కినది.

ఆంధ్రులు-సంస్కృతం

వేదపఠనోచ్చారణములందు తర్కశాస్త్రాదులందు, తక్షశిల, కాశీవిద్యాపీఠములందు, కాకరపర్తి, కోనసీమలందు, నలంద, ఉజ్జయినీ, అమరావతీ పట్టణములందు ఆంధ్రులే విఖ్యాతిగాంచిరి. ఆంధ్రుల విద్యాతిశయములు పండిత సన్మానము, బిరుద ప్రదానములందు వాసికెక్కినవి. సంస్కృత వాఙ్మయములోని విఖ్యాతలలో, వైయాకిరణులలో, కవులలో, ఆంధ్రులనామములు విశేషించి కానబడు. మహానుభావుడగు కబీరుదాసు గురువు రామానందు డాంధ్రుడు. పండితరాజ బిరుదాంకితుడు, ఢిల్లీ సామ్రాజ్యాస్థానకవి జగన్నాథ పండితు డాంధ్రుడు. ఉత్తరరామచరిత్ర గ్రంథకర్త భవభూతి, కృష్ణకర్ణామృతకర్త లీలాశుకుడు, లీలాతరంగిణిని పాడినట్టి నారాయణతీర్థులు ఆంధ్రులే. ఆ కాలమున నింకెందరో రాజులు, చక్రవర్తులు, మంత్రులు, సేనానాయకులు, రాజప్రతినిధులును విద్వాంసులై కవీంద్రులై ఆంధ్రవాఙ్మయమును పలువిధముల వర్ధిల్లజేసిరి.

ఆంధ్రలిపి, ఆంధ్రకవిత

దీని లిపి మనోహరాకృతియని ప్రతీతి. గుండ్రని యాంధ్రాక్షర పంక్తులు ముత్యాలసరములవలె కన్పించును. తెనుగు లిపి బ్రహ్మి లిపినుండి యుద్భవించినది. బ్రహ్మి లిపి నాగరలిపి వికృతమనియు, దానినుండి ప్రాచీనాంధ్రలిపి యుత్పన్నమైనదనియు, ప్రాచీనశాసనములవల్ల తేలుచున్నది. మొదట నాలుగు పలకలగను, తర్వాత ముక్కోణాకారముగను, దానినుండి వలయాకారముగను మారినవి. మన భాషాలిపులను సంస్కరించినది నన్నయభట్టు. అప్పటినుండి ఆంధ్రభాషయు, లిపియు, వాఙ్మయమును ప్రత్యేకవ్యక్తి స్వాతంత్ర్యముతో, స్వేచ్ఛాజీవముతో వర్ధిల్లినవి. ఇట్టి యాంధ్రభాషకు తొలుదొల్త కవితాభిక్ష ప్రసాదించినది ఆంధ్రభారతమహాకావ్యరచనము. ఇదియే ఆదికావ్యము. నన్నయయే ప్రథమాంధ్రకవి. వేగీధరాతలము నఖండవైభవముగ పరిపాలించిన రాజరాజనరేంద్రుడే ప్రథమాంధ్రకృతిభర్త. కాని అంతకుపూర్వము ఆంధ్రభాష లేదనిగాని, ఆంధ్రగ్రంథములు లేవనిగాని తలంచదగదు. ఎంతయో ఆంధ్రవాఙ్మయము విలసిల్లుచున్నగాని యిట్టి మహోత్కృష్ట కావ్యరచన జరుగనేరదనుట నిర్వివాదాంశము. మరియు నన్నయకు పూర్వముగల ఆంధ్రభాషాస్వరూపము ఇప్పుడిప్పుడు లభించుచున్న శాసనాదులలో దృగ్గోచరమగుచున్నది. కాని ఆంధ్రభాషావాఙ్మయప్రతిష్ఠకు ఆంధ్ర మహాభారతమే ముఖ్యకారణము. వాగనుశాసనుడే సృష్టికర్త. భాషాప్రయోగములకుగాని, కవితాప్రాగల్భ్యమునకుగాని, విషయవిఖ్యాతియందుగాని దీనిని మించిన గ్రంథము ఈ భాషలో పూర్వమునగాని పిమ్మటగాని బయల్వెడలి యుండ లేదనుట తథ్యము. నన్నయకు పిమ్మట తిక్కన, శ్రీనాథ, పోతన, పెద్దనాది మహాకవులు తమ కవితా ప్రాగల్భ్యముంజూపి ఆంధ్రభాషావధూటికి నూతనాలంకారముల చేకూర్చిరి. చోళరాజులు, తంజాపురి రాజులు మాత్రమే గాక, బహుమనీసుల్తానులు, ఢిల్లీ చక్రవర్తులు మనకవుల నాదరించినట్లు మనగ్రంథములవలన, చాటూక్తులవలన తెలియుచున్నది. శ్రీకృష్ణదేవరాయ విద్వత్కవిచక్రవర్తి తనయష్టదిగ్గజముల కవితాప్రతిభలో ఆంధ్రసరస్వతికి సర్వసంపదల సమకూర్చి దేశభాషలందు తెలుగు లెస్సగ తాండవింపజేసెను. తర్వాతియుగమున రెడ్డిరాజులు, వెలమప్రభువులు, కమ్మ ప్రేతులు, విమహీమణులును రాముస్వాయముగ కవులై, గ్రంథరచనకు గడంగి కవిసన్మానముల జరపి ఆంధ్రవాఙ్మయపోషణమున కాధారభూతులై నిలచినట్లు పెక్కు ఆధారములు గలవు. రాజమహేంద్రవరము, నెల్లూరు, విజయనగరము, మధుర, పుదుక్కోట, తం

జాపూరు, కాళహస్తి, అమరావతి కొండవీడు నగరములు ఆంధ్రవాఙ్మయమునకు క్రీడారంగములై విలసిల్లినవి. ఈ కాలమున ఎన్నియో యుత్కృష్ట ప్రబంధములు పౌరాణికానువాదములు బయల్వెడలినవి. ద్విపదవాఙ్మయముకూడ ప్రసిద్ధిగాంచెను. పాలకురికి సోమనాథుడు ఆంధ్రద్విపదచక్రవర్తియై వీరశైవమునకు నిజ్జాసపీఠమైన బసవపురాణమును రచించి, పొరుగుదేశములచే నారాధింపబడుచున్నాడు. ఈ సాహిత్యము వీర కథలుగా, పాటలుగా, కీర్తనలుగా జావళీలుగా వివిధరీతుల వివిధ రుచులతో దేశవ్యాప్తి గాంచినది. కీర్తనలు పాడి వాసికెక్కిన వారిలో త్యాగరాజు కీర్తనీయుడు. మహాభక్తుడు. గానముచే తరించెను. తరింపజేయుచున్నాడు. ఈయన కృతులు ఆంధ్రులేగాక దక్షిణదేశస్థులకెల్లరకు ఆదరణీయములైనవి. తక్కిన మన దేశీయులు కూడ త్యాగరాయకృతులను పురస్కరించుకొనియే సంగీతవిద్య నభ్యసింపవలయును. ఇక వేరు గతిలేదు. గానమునకు ఆంధ్రమువలె మృదుమధురమైనది మరియొకటి దక్షిణాపథమున లేదు. అందుచేతనే అభీష్టమున్నను, లేకున్నను- అర్థగ్రహణమైనను, గాకున్నను దాక్షిణాత్యులు మనయాంధ్రకృతులను పూజించుట తప్పని సరియయ్యెను. త్యాగరాజు ఆంధ్రగాయకునిగనే గాక ఆంధ్రకవిగకూడ ఆరాధింపబడుచున్నాడు. ఆంధ్రసారస్వతమున శతకవాఙ్మయము కూడ మించియున్నది. హరికథలు, దండకములు, తత్త్వములు కూడ ఇందుచేరినవి. ఏలపాటలు, జంగంకథలు, బొబ్బిలిపాటలు, వీధినాటకములు, మేలుకొలుపుపాటలు మున్నగునవి పాటకజనమునందు ప్రసిద్ధిగాంచినవి. ఇవన్నియు ఆంధ్రవాఙ్మయమును వివిధరీతుల నారాధించి పోషించుటకును, ఆనాటి రాజకీయ సాంఘిక మత పరివర్తనములు, భావకవిత రచనములు, నాగరికత, నైతికార్థిక స్థితిగతులు, కావ్యలక్షణములు వెల్లడించుచుండుటకును పరమనిదర్శనములుగా నున్నవి. చిత్రకళానైపుణ్యముకూడ ఆ కాలమున జగత్ప్రసిద్ధిగాంచెను. అజంతా ఎల్లోరా చిత్రములు, కార్లే చైత్యములు ఖండాంతరీయులచేకూడ శ్లాఘింపబడినవి. అమరావతీశిల్పములు, సాంచీ స్తూపములు, నాగార్జున పర్వతశిల్పములు ఆనాటి దేశసౌభాగ్యమును, చిత్రకళా ప్రతిభను వెల్లడించుచున్నవి. నౌకాయానమునందు, విదేశీయ వర్తకవ్యాపారములందు, జ్యోతిషాయుర్వేదఖగోళాదివిజ్ఞాన శాస్త్రములందు ఆంధ్రు లద్వితీయులని చరిత్రలు ఘోషించుచున్నవి. ఇట్టి యాంధ్రావృత ప్రతిభాతిశయముల గురించి ఎంతవ్రాసినను తనివితీరదు.

నిజాంరాష్ట్రము

మహోఘనతవహించిన శ్రీనిజాం రాష్ట్రఆంధ్రభూభాగముకూడ మున్నొకప్పుడు ఆంధ్రవాఙ్మయము మహోన్నతస్థితి గాంచినది ఆంధ్రులలో సుప్రసిద్ధులగు రాజన్యులు పలువురు నిజాంరాష్ట్రమునందలి చరిత్ర స్థలములలో నివసించి వాఙ్మయమునకు, శిల్పమునకు, జాతికి అమోఘమైన సేవ గావించిరి. నిజాంరాష్ట్రములోని చాలభాగమాంధ్రదేశము. ఆంధ్రులే యధిక సంఖ్యాకులు. సుప్రసిద్ధ పూర్వాంధ్రకవులు పెక్కురు నిజాంరాష్ట్రమునకు చెందినవారే. ఆంధ్రపతాకముల నిలువబెట్టిన కాకతీయ ప్రభువులు ఆంధ్రకవితారచనములకు కరావలంబన మొసంగిరి. మల్లిఖార్జునారాధ్యుడు, సోమనాథుడు, భాస్కరరామాయణకవులు, గోనబుద్ధారెడ్డి, కాచవిభుడు, విరలరాజు, మారన, ఎలకూచి బాలసరస్వతి, నెల్లుట్ల నారాయణకవి, బమ్మెర పోతనామాత్యుడు, పరశురామపంతుల లింగమూర్తి, గౌరన మున్నగు ప్రముఖు లానాటి యాంధ్రకవులు. విద్యానాథుడు, కపర్ది, అభినవమయూరసూరి, మల్లికార్జునుడు, జాషుసేనాని, అగస్త్యేశ్వరుడు, త్రిపురాంతకుడు మున్నగువారాకాలమున సంస్కృతవాఙ్మయమున కపారసేవ యొనరించిరి. సర్వజ్ఞసింగభూపాలుడు సంస్కృతాంధ్రభాషాభివృద్ధికి మంచి దోహద మొసంగెను. తాను స్వయముగ కొన్ని గ్రంథముల రచించెను. శ్రీనాథమహాకవి సర్వజ్ఞసందర్శనార్థ మరుదెంచి తన కవితామాధుర్యము నిక్కడఖండరుచి నూపించెను. గద్వాల, వనపర్తి, ఆత్మకూరు, దోమకొండ, జటప్రోలు ఆంధ్రసంస్థానములై ఆంధ్రభాషాపోషణమునకు శరణ్యములయ్యెను. ఈ సంస్థానాధీశులలో పేరెన్నికగన్న కవులుకూడ గలరు. జటప్రోలు సంస్థానాధీశుడు శ్రీ సురభి మాధవరాయలు చంద్రికాపరిణయమను అపూర్వశ్లేషప్రబంధమును, దీని వ్యాఖ్యానమును రచించెను. గద్వాల సోమభూపాలుడు రతిరహస్యమును తెనిగించెను. మల్లారెడ్డి పద్మపురాణము, శివధర్మోత్తరఖండము, షట్చక్రవర్తి చరిత్రమును- ఎల్లారెడ్డి లింగపురాణము, వాసిష్ఠము లోనగు గ్రంథములను రచించిరి. వనపర్తిసంస్థాన ప్రభువులలో రాజగోపాలరాయ డష్టభాషలలో కవి. సంస్కృతకావ్యముల పెక్కు రచించెను. అద్దంకి గంగాధరకవి, తపతీసంవరణోపాఖ్యానమును రచించి గోలకొండ నేలుచుండిన ఇబ్రహీం కుతుబుషాకు అంకితము చేసెను. తెనుగులో ఇబ్రహీంను మల్కిభరాముడని వాడెను. ఆతడు భారతకథలను విన కుతూహలుడై యుండినట్లు వర్ణించబడెను. మొట్టమొదట అచ్చతెనుగు కావ్యమును రచించిన పొన్నగంటి తెలగనార్యుడు తన యయాతిచరిత్రమును ఆనాటి గోలకొండ పరిపాలకులలో నొకరగు అమీరుఖానున కంకితమిచ్చెను. ఆనాటి మహమ్మదీయ ప్రభువు లెటుల ఆంధ్ర

కవుల నాస్థానకవులుగ నాదరించి ఆంధ్రభాషను వర్ధిల్లజేసిరో ఈ కవులే నిదర్శనము. ఆంధ్రభాగవతమును రచించిన పరమభక్తశిఖామణి బమ్మెర పోతనామాత్యుని నివాసము ఓరుగల్లు మండలములోని బమ్మెరయను గ్రామము. జగద్విఖ్యాతవ్యాఖ్యాతయగు మల్లినాధసూరి మెదకు మండలములోని కోలచలము నివాసి. పాలకురికి సోమనాధుని పేర పాలకుర్తియను గ్రామమిప్పటికిని ఇట వెలయుచున్నది. వేములవాడ భీమకవి, పిల్లలమర్రి పినవీరభద్రకవి-వీరి కవితావాహినులు ఈరాష్ట్రమునుండి ప్రవహించినవే. భద్రాద్రిరామదాసు బిరుదాంకితుడును, దాశరధీశతకకర్తయు, విఖ్యాతాంధ్ర మంత్రులగు అక్కన్నమాదన్నల మేనల్లుడునగు కంచెర్ల గోపన్న నివాసస్థలము ఖమ్మంమెట్టునకు కొంత దూరమున నున్న నేలకొండపల్లె. ఈయన తనపేరు, భద్రాద్రిపేరు, ఆంధ్రచరిత్రలో ఆంధ్రవాఙ్మయములో చిరస్థాయిగావించి చిరస్మరణీయుడయ్యెను. ఆనాటి తానీషా రామదాసుల సంబంధము ఈనాటివరకు మహాఘనత వహించిన శ్రీనిజాంప్రభువరేణ్యులు భద్రాచల దేవస్థానమునకు ధర్మకర్తలై కైంకర్యము లొనరించుచుండుటయే తార్కాణము. మంథెన, ధర్మపురి, కాళేశ్వరము, వేములవాడ, ఏలేశ్వరము మున్నగు గోదావరీ ప్రాంత గ్రామములు మున్నొకప్పుడు విద్యాపీఠములై విలసిల్లినవి. లోకవిఖ్యాత విద్వాంసులలో నొకరైన ఏలేశ్వరోపాధ్యాయుల నివాసము నల్లగొండమండలములోని కృష్ణాతీరమున నున్న ఏలేశ్వరము. ఏవిధముగ జూచినను నిజాంరాష్ట్రము గూడ ఆంధ్రవాఙ్మయ వికాసమున కునికిపట్టయి, పూర్వకవులకు జన్మనిలయమై, ప్రాచీనచారిత్రక చిహ్నములకు, శాసనాంశములకు, అముద్రితగ్రంథసంచయమునకు, శిల్పచాతుర్యమునకు మూలనిధియై, సమగ్రమగు ప్రాచీనాంధ్రవాఙ్మయ చరిత్రకాధారభూతమై తనరారుచున్నది.

ఆధునికయుగము

ఈ యాధునిక యుగమునకూడ ఆంధ్రవాఙ్మయము దినదినాభివృద్ధి గాంచుచున్నది. శ్రీ వీరేశలింగ మహాకవి ఈ యుగమునకు శంఖుస్థాపనము జేసెను. ఈ మహానుభావుని చక్కని గద్యరచనము, నాటకము, ప్రహసనము, వ్యాసము, ఉపన్యాసము, కథాకల్పనము, కవిజీవితములు, విమర్శనలు, విజ్ఞానశాస్త్ర భాషాంతరీకరణములు, స్వీయచరిత్రము, ఆధునికాంధ్రవాఙ్మయాభివృద్ధికి దారిచూపిన వనుట అతిశయోక్తి గాదు. విద్వత్కవులైన శ్రీ తిరుపతి వేంకటకవుల శతావధానములు, నానా రాజసందర్శనములు, కవితాసన్మానములు ఆంధ్రభాషకు నూతనోత్తేజమును కల్గించి, నవీనాంధ్ర కవి ప్రపంచమును సృష్టించుటకు గారణభూతమయ్యెను. శ్రీ దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారి భూరి యౌదార్య విశేషంబున, త్యాగశాలీల్యమున, ఆంధ్ర దిన వార పత్రికలు, ఉగాదిసంచికలు, భారతి, ఆంధ్రగ్రంథమాల; ఆంధ్రవిజ్ఞానసర్వస్వము, పండితాదరణ, కవితాపోషణము విలసిల్లజేసిన మహోపకారములు తరతరములవరకు మరువజాలము. ఆంధ్రసాహిత్య పరిషత్తు స్థాపించబడి, గ్రాంథికభాషావాదమును బలపరచుచు, పూర్వప్రబంధముల వెలువరించుచు, విద్వత్ప్రభువులగు శ్రీ పిఠాపురముమహారాజావారి పోషణమున ఆంధ్ర నిఘంటు నిర్మాణ మొనరించుచు వాఙ్మయాభివృద్ధికి పాటుబడుచున్నది. మహోపాధ్యాయ శ్రీ గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారి యభిమానంబున నవ్యసాహిత్యపరిషత్తు యేర్పడి, వ్యావహారిక భాషావాదమును దృఢపరచుచు, భావగీతములను, కథానకములను పురికొల్పుచు నవ్యసాహిత్యవికాసమునకు తోడ్పడుచున్నది. ఇవిగాక ఆంధ్రభారతీతీర్థ, ఆంధ్రసారస్వత సభ, ఆంధ్రమహాసభ, ఆంధ్రగ్రం

థాలయసభ, నాట్యకళాపరిషత్తు, గానకళాసభ, ఆంధ్రేతిహాస పరిశోధకమండలి మున్నగు వివిధసాహిత్య సంస్థలు బయలుదేరి పండిత కవి గాయక కళోపాసకుల సేవను గుర్తించుచు, సన్మానించుచు వివిధరీతుల భాషాప్రబోధ మొనరించుచున్నవి. ఎందరెందరో కవులు, గ్రంథకర్తలు, విదుషీమణులు బయలుదేరి వాఙ్మయాభివృద్ధికి తమ విధ్యుక్తమునిర్వర్తించుచున్నారు. ఎన్నియో ఖండకావ్యములు, కథానకములు, నాటికలు, సాహితీసంపుటములు, పత్రికలు ప్రభవించి సారస్వతప్రచారము సల్పుచున్నవి. చరిత్రకారులు, పరిశోధకులు, కళావిశారదులు బయలుదేరి ఆంధ్రోద్ధరణమునకు గడంగుచున్నారు.

నిజామురాష్ట్రము

మన నిజాంరాష్ట్రమున గూడ శ్రీ కృష్ణదేవరాయాంధ్రభాషానిలయము హైద్రాబాదు నగరమున చిరకాలముక్రిందట స్థాపించబడి మొట్టమొదటి యాంధ్రగ్రంథాలయమై, కేవల గ్రంథాలయముగ మాత్రమేగాక, కవిసన్మానములు, కథకుల సమ్మేళనములు, వర్థంతులు జరిగింపబడుచు విజ్ఞాన కేంద్రమై నిజాంరాష్ట్ర ఆంధ్రోద్యమమునకు పునాదియైనది. శ్రీలక్ష్మణరాయపరిశోధకమండలి నెలకొల్పబడి చారిత్రక పరిశోధనలు సాగించి శాసనాదుల సేకరించి వెలువరించి, అముద్రితగ్రంథముల, తాళపత్రముల నార్జించి అమూల్యమగు కృషి జరిగించుచున్నది. శ్రీ జటప్రోలుమహారాణీవారి భాషాపోషణమున కొల్హాపురమునందు స్నేహలతాకవితాసంఘము స్థాపించబడి, కవిమిత్రుల పెక్కుగ్రంథములు ప్రకటింపబడుచు కవిజనారాధ్యమగుచున్నది. హైద్రాబాదు నందలి ఆంధ్రబాలికాపాఠశాల, 'మాతృభారతి,' యువతీమణుల సాహిత్యవికాసమునకు పాటుబడుచున్నవి. నీలగిరి, తెనుగు, ఆంధ్రాభ్యుదయము, సుజాతపత్రికలు చాలకాలమువరకు ఆంధ్రభాషా ప్రబోధ మొనరించినవి. ప్రస్తుతము గోలకొండ ద్వైవారపత్రికయు, ఉగాది సంచికలును, ఇచ్చటియాంధ్రుల భావ్యభివృద్ధికి శరణ్యమై, సారస్వతప్రబోధమున కవకాశ మొసంగుచున్నవి. ఎన్నియో గ్రంథాలయములు, అభివృద్ధిసంఘము, యువకవులు, కథకులు బయలుదేరి వివిధగతుల భాషాసేవ సల్పుచున్నారు. ప్రభువులుకూడ ఉచితరీతి నాదరించుచునే యున్నారు. ఇంకను వర్తమాన పరిస్థితుల ననుసరించి ఆంధ్రవాఙ్మయాభివృద్ధి కెంతయేని సేవచేయు నవకాశము అవసరము గలదనుట నిక్కువము. అటకలపై బూజుపట్టుచున్న అముద్రితగ్రంథముల సేకరించవలయును. జీర్ణించిపోవుచున్న ప్రాచీనశాసనముల పరిశోధించవలయును. చారిత్రక స్థలములను ప్రాచీన కళామందిరములను దర్శించవలయును. కవులు, గ్రంథకర్తలకు జనసామాన్యముతో పరిచయము కలిగించి పరస్పర సహకారముల కలిగింప వలయును. మూలమూలల దాగియున్న ప్రాచీనతాళపత్ర గ్రంథముల కాపాడవలయును. కవులు, చిత్రకారులు గాయకులు నూతనరచనలకు గడంగుచు నవ్యభావోదయము కల్గించవలయును. సాహిత్యపత్రికలను, ప్రాచీనాధునిక గ్రంథములను ప్రకటింపవలయును. భాష, వాఙ్మయము, శాస్త్రములు, కళలు మొదలగు విషయములందు చర్చలు సల్పవలయును. ప్రచారప్రబోధముల గావింపవలయును. ఈ యాదర్శములకొరకెవ రెన్నివిధముల పాటుబడిన నే డాంధ్రభూమికి అంత మంచిది. ఈసత్ఫలప్రాప్తికై ఆంధ్రమహాశయులెల్లరు విడువనిదీక్షతో వాఙ్మయసేవాపరాయణులు అయ్యెదరు గాత !

మణిమాల

దంపతుల్లో అతిపరిచయం

అతిపరిచయం అవజ్ఞతను కలిగిస్తుందనే వొకసామెతవుంది. ఈసామెత జీవితంలోని యితరవిషయాలకు వలెనే గృహస్థజీవితానికికూడా వర్తిస్తుంది. చాలామంది దంపతులు తమదైనందినజీవితమంటే అతిత్వరగా మొగం మొత్తి, వొకళ్లు నొకళ్లు వదలిపెట్టి స్వేచ్ఛగా వుండగల తరుణంకోసం ప్రయత్నిస్తూవున్న సంగతి మనకు తెలుసు. ఆ తరుణం లభ్యంకాకపోతే అప్పుడప్పుడు ఆజంటలో వొకరు యితరత్రా ప్రేమసంబంధాలను ఔషధప్రాయంగా కల్పించుకుంటారు.

ఇద్దరుబిడ్డలను కన్న వొకాయనకు, వివాహితయై వొకబిడ్డను కన్నవొకామె మీద మోజుకలిగింది, వున్నట్లుండి. ఆవిడతో లేచిపోవడానికి సిద్ధపడి పునర్విమర్శచేసి, తుదకు ఆయన తన అసలుపెండ్లాముతోనే విలాసయాత్రసాగించాడు. పదిరోజులపాటు యించుమించు యిరవైనాలుగుగంటలూ భార్యతో కులాసాగా గడిపివేశాడు. తిరిగి తిరిగి, పదిసంవత్సరాలకుపూర్వం ఆభార్యతోనే 'హనీమూన్' వెళ్లొచ్చిన ప్రదేశానికిచేరి ఇదివరలో అక్కడపొందిన హుషారూ, సౌఖ్యమూ తిరిగి అనుభవించాడు. ఆపరిసరప్రాంతాలసౌందర్యమూ, భార్యతో కలిసివుండి అనుభవించగల సుఖమూ వెనకటెంత హాయిగా వున్నాయో ఇప్పుడూ ఆవిధంగానే వున్నందుకు చాలా ఆశ్చర్యం పొందాడు.

భార్యభర్తలు ఎప్పుడూ వొకరినొకరు అంటిపెట్టుకొని వుండటంలో కాదు దాంపత్యం విషయమై వచ్చినచిక్కు—పరస్పరమూ అత్యల్పంగా మాత్రమే తెలిసికోగలిగి వుండటంలో. మామూలు గృహజీవితంలో చుట్టపక్కాలు, స్నేహితులూ వగైరాలకు గౌరవమర్యాదలు జరిగేటట్లు చూడడమూ, పిల్లల సంరక్షణ విషయం అడ్డురావడమూ సంభవించి భార్యభర్తలు ఏకాంతంగా గడిపేకాలం ఏకొద్దినిమిషాలుమాత్రమే అగుటచేత వాళ్లకు ఎప్పుడూ విసుగుకలుగుతూనే వుంటుంది. ఆలోచించిచూస్తే, యిద్దరు మనుష్యులు ఎంతకాలము కలసివున్నప్పటికీ వారిలోవారికి ఎంతో ప్రేమ కలుగుతుందని త్వరగానే గ్రహించగలము. ఓద్వీపంలో ప్రవాసమనుభవించే నిన్నూ, నీభార్యనూ- గంటలకొద్దీ కలిసివుండే మేనేజరునూ, వానికార్యదర్శినీ-డాక్టరును, నర్సునూ యింకా యిటువంటి వారినీ ఊహించుకో. ఈవుదాహరణలన్నీ అతిపరిచయం అవజ్ఞతనుకాకుండా ప్రేమనే అంకురింప జేసాయి అని చెబుతాయి. స్నేహం గొప్పగా జంటలను కలిపించగలదు.

అమితంగా కుటుంబ వ్యవహారాలలో మునిగిపోతే సౌఖ్యప్రదమైన దాంపత్యజీవితం నశిస్తుంది. నీభార్య విషయమైనదే నీప్రథమకర్తవ్యం. మీరు సుఖపడకపోయినట్లయితే తక్కిన మీబాధ్యతలు సక్రమపద్ధాన్ని పోవు. చాలాకాలం నుండి మీరువొకే ప్రదేశంలో వున్నట్లయితే పదేపదే వచ్చినభావాలకే తిరిగి వస్తూవుంటాయి తప్పకుండా. ఒకొక్కప్పుడు ఒకరంటె వొకరికీ అయిష్టత కూడా కలుగవచ్చు.

ఎల్లప్పుడూ వొక్కరీతిగానే చూచుకుంటూ వున్నందున మీలో మీకు అసహ్యముకూడా పూర్తిగా కలుగుతుంది. అందుచేత మీఆవిడతో ఒకక్రొత్తచోటికి లేచిపో. క్రొత్తదృశ్యాలు—క్రొత్తమనుష్యులు— క్రొత్తఆలోచనలూ—క్రొత్తఅనుభవాలూ నీభార్యలో అణగివున్న వొకనూతనవ్యక్తినినీకు చూపుతవి. నీకు తెలియనివి— ముద్దుగొలిపేవి అనుభవించవలసినవి ఆవిడలో యెన్నెన్నో నీకు గోచరిస్తాయి.

మీరుదంపతులయిన నాటినుండికూడా మీలోమీకుఅసలే అర్థంకపోతేతప్ప— మీజీవితంలో నశింపబోయే సౌఖ్యాన్ని మీరుతిరిగి పొందడానికి అవకాశాలున్నాయి. నీకు తెలిసిన అందరినీవొదిలిపెట్టి నీవూ నీభార్య విడిగావుండటానికి యత్నించు. కొంతకాలం స్వార్థపరుడవు కావాలి. నీకార్యకలాపం అంతా కట్టిపెట్టి నీభార్యయెడల నిర్వహింపవలసిన ధర్మాన్ని చూడు. ఒకవారంరోజుల

[మిగతా ౨౫౮-వ పేజీలో.

స్త్రీలే భర్తల్ని వెతుక్కునే వింత ఆచారాలు పలుతావులందున్నాయి.

భర్తల్ని ఎన్నుకోడం

'మీకు పెళ్లాలు కావాలా?'—అనే పోస్టర్లు—
బాగా వంటచేయగలిగితే మగణ్ణి ఎంచుకునే హక్కు—
నలభైఏళ్ల స్త్రీలకు పాలికేళ్లపడుచువాళ్లు భర్తలు—
మూడుసార్లు బహిరంగనృత్యం చేస్తే మగడు కావాలన్న మాట—
పిసతల్లి యోగ్యతాపత్రం ఇస్తేనే అతణ్ణి పెళ్లాడడం—

'మీకు మంచిభార్యలు కావాలా? ఐతే మాదగ్గర దొరుకుతారు—'

అనే శీర్షి కలుగల పోస్టర్లు ఇప్పుడు బెల్జియంలో ఒక ఫాషన్ ఐనాయి.

బెల్జియంలో స్త్రీలవివాహవిషయం ఇపుడు ఒక సమస్యఐంది. ఏమంటే అక్కడ ఇప్పుడు పురుషులకంటె స్త్రీలు హెచ్చుసంఖ్యలో వున్నారు.

బెల్జియమ్‌లో యుకాసైన్సు అని ఒకజిల్లావుంది. ఆజిల్లాలోని పెళ్ళికాని యువతులందరూ పెళ్ళికాని పురుషుల్ని ఆహ్వానిస్తారు. ఎందుకు? పెళ్ళిళ్ళపార్టీకి. ఆపార్టీ రోజంతావుంటుంది. ఆపార్టీలో పెళ్ళికాని యువతులు తాము మంచిభార్యలము కాగలమనే విషయాన్ని సూటిగా నిరూపిస్తారు.

ఆమండలంలో పల్లెటిపట్టులందు అంతా పోస్టర్లు అంటించబడివుంటాయి. ఆ పోస్టర్లు చాలా అందంగా తయారైనవై వుంటాయి. ఆపోస్టర్లలో పెళ్ళికాదగిన ఆయువతుల మంచిగుణాలన్నీ వివరింపబడి వుంటాయి. పైగా వైవాహికజీవితమందలి సుఖాలు ప్రస్తరింపబడి వుంటాయి.

ఆపోస్టర్ల అడుగునమాత్రం 'మాకు భర్తలు కావాలి' అని వ్రాసివుంటుంది.

ప్రతి సంవత్సరము ఆ యుకాసైన్సు మండలంలోకి వధువుల్ని వెతుక్కుంటూ వరులు వందలకొద్దీ వస్తారు. పొలిమేరల్లోనే కాగల వధువులు కాగల వరుల్ని కలుసుకుని వారిని విశాలరమ్యమైన యుకాసైన్సు పార్కులోనికి తీసుకు వస్తారు.

ఆ పెళ్ళిపార్టీ కార్యక్రమం ఉదయాన్నే ప్రారంభమౌతుంది. మొదట ఉపహారాలు. ఆమీద ఆరుబయట నృత్యాలు. ఆపిమ్మట సంగీతాలు. అటు తరువాత కేళీవిలాసాలూ, కిందా మీదా పడడాలున్నూ.

నృత్యవినోదాలు, ఉపహారసేవనాలు అయేసరికి ప్రతిపురుషుడుకి మనస్సునకు నచ్చే ఒకస్త్రీ లభ్యమౌతుంది.

ఆజిల్లాబోర్డువారు అచటి పార్కులకు దగ్గరగా పొదరిల్లు మొదలయిన సౌకర్యాలు ఏర్పరచి వున్నారు మనస్సు కలసిన స్త్రీపురుషులు అప్పుడు ఆపొదరిల్లలో ప్రవేశిస్తారు.

రాత్రి అయ్యేసరికి ఆ పెళ్ళిపార్టీలోని స్త్రీపురుషులు పలువురు ఒండొరులను పెళ్ళిచేసుకోడానికి ఏర్పాటు చేసుకుంటారు. కొందరు ఆపార్టీ అవడంతోటే పెళ్ళిచేసుకుంటారు. మరికొందరు కొద్దిరోజులు పోయాక చేసుకుంటారు. నిశ్చయంమాత్రం ఆ పెళ్ళిపార్టీనాడే ఐపోతుంది.

నేడు యుకాసైన్సు ప్రదేశంలో యూరప్‌లోని ఏభాగంలోకంటేనూ పెళ్ళికాని పడుచులు చాలా తక్కువగావున్నారు.

స్త్రీలే భర్తల్ని వెతుక్కునే ఈవింతఆచారం ఒక్క యుకొసైన్సులోనే వుండివుండలేదు.

టిబెట్టుదేశపు సరిహద్దున హిమాలయపర్వతాల్లో స్త్రీ తనకు తానై భర్తను సంపాదించుకోవడం గౌరవప్రదంగా భావిస్తుంది. ఒక్క భర్తనేకాదు. ఏకకాలంలో ఐదుగురు భర్తల్ని సంపాదించడం— ఆసంపాదించిన ఐదుగురు భర్తల్ని సుఖించేటట్లు చేయడం ఆమెకు గౌరవప్రదకార్యాలు.

అక్కడ బహుభర్తృత్వం న్యాయసమ్మతమైనది. ఏమంటే అక్కడ పురుషులసంఖ్యకంటె స్త్రీలసంఖ్య తక్కువ. అయితే ఏమి? ఆప్రాంతపుఆచారంప్రకారం స్త్రీ కష్టపడితేకాని మొగుణ్ణి సంపాదించలేదు—

ఇంతకూ మొగుణ్ణి సంపాదించడానికి ఆదేశపు స్త్రీల ఆచారమేమిటి?

మొదట ఆదేశపుస్త్రీలు ఒకచోట సమావేశమై వంటలు చేస్తారు. చేసి ఆదేశపు మగవాళ్ళను విందుకు పిలుస్తారు. ఆవంటకాల్లో ఏస్త్రీ వండిన వంటకాలు ప్రశస్త రుచితో వుంటాయో ఆ స్త్రీ అక్కడ చేరినవారిలో తనకు నచ్చినవానినిభర్తగా ఎన్నుకొనే హక్కును మొదట పొందుతుంది.

ఆమె అట్లు భర్తనిఎన్నుకొన్న మీదట వంటలో ఆమె తరువాత పరిగణింపదగిన స్త్రీ మిగతా పురుషుల్లో తనకువచ్చిన ఒకర్ని తన భర్తగా ఎంచుకుంటుంది.

స్త్రీ పురుషుణ్ణి ఎన్నుకుంటుంది. ఇట్లా ఆమె ఐదుగురు భర్తల్ని ఎన్నుకుంటుంది. అప్పుడు ఇక తిరస్కరించే హక్కు పురుషునికి వుండదు. ఆపురుషుడు ఆమెను అంగీకరించి తీరవలసిందే. అంగీకరించి అతడు నిర్వర్తించవలసినపని ఏమీ లేదా? లేకేమి?

భార్యచేత ఎన్నుకోబడ్డ భర్త అప్పుడు పందినెత్తురుతో ఆమె ముఖంమీద బొట్టులాగున ఆనవాలు వేయాలి. ఐదుగురు భర్తలు ఆమెకు అప్పటప్పటికి ఐదు ఆనవాళ్లు పందినెత్తురుతో వేయాలి.

ఈమాదిరిగా భర్తలను ఎన్నుకొనేటందుకు విందులు ఏడాదికి రెండుసారులు జరుగుతాయి. ఆదేశపు స్త్రీకి మొగంమీద ఐదుపంది నెత్తురు మరకలు సంపాదించడమే అనగా ఐదుగురుభర్తల్ని సంపాదించడమే ప్రధానలక్ష్యము.

ఈ ఐదు పందినెత్తురు మరకల్లోనూ రెండు చెరిఒక చెంపమీ

ద, ఒకటి గడ్డంమీద. రెండు చెరి ఒక కనుబొమమీద. ఐదు గరిష్ఠ సంఖ్య.

హిమాలయపర్వతములోని ఈ కొండవాళ్ళకు పహారిజాతివారని పేరు. ఐదుగురు భర్తలు స్త్రీకి ఒక విధమైన ఆస్తి అన్నమాట.

పెళ్ళి అయినతరవాత స్త్రీ ఒక గుడిసెలో వుంటుంది. ఆగుడిసె ఆమెసొంతం. ఐదుగురు భర్తలు కలసి వేరేవుంటారు. పొలంపని సాగిస్తూ వుంటారు

సాయంకాలము కాగా ఆరాత్రి తనపడకకు ఆ ఐదుగురిలో ఎవరు రావచ్చును అనే విషయం ఆస్త్రీ నిర్ణయిస్తుంది. అంతేకాని అందు కోసం ఆ ఐదుగురు పురుషులు అన్యోన్యం కలహించుకోకూడదు.

ఇంకోవింతకూడా వుంది. ఇప్పటి ఈ ఐదుగురే ఆమెకు జీవితకాలమంతా భర్తలుగా వుండాలని లేదు. ఆరుమాసాలకి ఒకసారిజరిగే పండగల్లో ప్రతీస్త్రీ తన ఐదుగురి భర్తల్లోనూ తనకు నచ్చనివానిని లేదా నచ్చనివారిని విడిచిపెట్టవచ్చు. ఈవిడిచిపెట్టడానికి కూడా వారు వంటకంలో బహుమానార్హస్థానం సంపాదించాలి. ఐదుగురు భర్తలుగల స్త్రీ అందులో ఒకర్ని కాని అంతకుపైబడికాని భర్తల్ని విడనాడతలచినచో వంటపోటీలో పాల్గొని అందులో బిరుదు సంపాదించి ఈహక్కును ఉపయోగించుకోవాలి.

అంటే ఏమన్నమాట? ఆదేశంలో వంటబాగాచేయగల ఆడది అప్పటప్పటికి తన ఇష్టమువచ్చిన భర్తల్ని కూర్చుకుంటూవుండవచ్చునన్నమాట.

మధ్య ఆసియాలోని అడవి జాతులలో అనుశ్రుతమైవున్న వివాహాచారం మరింతవింతగావుంటుంది.

అక్కడ నలభైఏళ్లు నిండిన స్త్రీలు ఇరవై, పాతిక ఏళ్ళ యువకుల్ని పెళ్లాడుతారు. ఆఫ్గన్ చైనా దేశముల సరిహద్దుల్లోని జాతుల్లో ఇదేఆచారం.

వారి అభిప్రాయంలో ముప్ఫయిఏళ్లుదాటిన మగవానికి అంత

విలువలేదు; ఇకఆడది నలభై ఏళ్ల ప్రౌఢఐతేకాని వైవాహికధర్మాన్ని సవ్యంగానడిపే అనుభవం సంతరించుకోలేదు.

ఆజాతుల్లో పడుచుల్ని, పండబారినవయస్సుగల పురుషులకుఇచ్చి పెళ్లిచేస్తారు. యౌవనంలో పురుషులు సంతరించుకొన్న అనుభవంవలని లాభం అందుమూలంగా ఆపడుచులకు కలుగుతుందని వారితలపు. ఇక యువకుల్ని వయోధికలఐన స్త్రీలు పెళ్లాడడంలోకూడా వారి ఉద్దేశం అట్టిదే. వయోధిక ఐన స్త్రీ జీవితంలోని తనఅనుభవంవల్ల యువకుల్ని జాగ్రత్తగా కాపాడగలుగుతుంది.

సాధారణంగా ఒక స్త్రీ ఆదర్శ గృహిణిగా ఎన్నబడి ఒకయువకున్ని పెళ్లాడేలోపుగా పదులకొద్దీ యువకులకు అప్పటప్పటికి భార్యఅవుతూ అనుభవం సంపాదిస్తుంది. అట్లా అనుభవం సంపాదించిన మీదటే ఆమె ఒక యువకున్ని వివాహబంధంలో అంటుకునే హక్కు పొందుతుంది. ఆహక్కుపొందిన పిమ్మట ఆ స్త్రీ తన అనుభవానికి అందిన పదులకొద్దీ యువకుల్లో ఒకణ్ణి భర్తగా నిర్ణయించుకొని అతణ్ణి పెళ్లాడుతుంది.

మగవానికి కావలసిన అక్కరలన్నీ సూటిగా గుర్తెరిగే అనుభవముగల ఆవృద్ధస్త్రీ తన వృద్ధాప్యాన్ని ఆయువకునిపోషణలో చక్కగా గడిపివేస్తుంది.

ఇట్టి వింతవివాహాచారాలు కొంచెం ఇంచుమించు అన్నిదేశాల్లోనూ ఉన్నాయని చెప్పవచ్చు. ఈ ఇరవయ్యో శతాబ్దిలో ఈ 1940 యో సంవత్సరంలోకూడా బల్గేరియాలో ఒకవింతవివాహపద్ధతివుంది.

ఒకపడుచుకి పెళ్ళికావాలని కోరిక పుడుతుందనుకోండి. అప్పుడు ఆమె మూడుసార్లు బహిరంగనృత్యంచేయడంవల్ల ఆకోరిక సూచిస్తుంది. ఈసూచన చేయడంతోటే ఆమెకు వివాహం కావించడం ఆ దేశంలో అనుశ్రుతాచారం. సంప్రదాయాన్నిపట్టి అది న్యాయసమ్మతమైంది.

ఆఫ్రికాఖండంలోని పెక్కు జాతుల్లో వున్న ఆచారం మరీ వింతగావుంటుంది. వధువుని వెతుక్కుంటూ వరుడు వస్తాడనుకోండి. అప్పుడు ఆపడుచు ఆయువకుణ్ణి తన పినతల్లివద్దకు పంపిస్తుంది. ఆయువకుడు ఆమెవద్ద కనీసం నెలరోజులేనావుండి ఆమెకు శుశ్రూష చేయాలి, ఆపరీక్షాసమయంలో ఆమె అతణ్ణి బాగాపరిశోధిస్తుంది. తనకూతురికి మగడు కాగల మగతనమూ, నేర్పరితనమూ అతనివద్ద వున్నాయని ఆమెకు ధైర్యంతోస్తే అతణ్ణి కూతురువద్దకి పంపిస్తుంది. పినతల్లివల్ల యోగ్యతాపత్రాల్ని పొందివచ్చిన ఆయువకుణ్ణి ఆపడుచు అప్పుడు భర్తగా స్వీకరిస్తుంది.



పొట్టివాడు

ఓ గ్రామంలో ఒక మిల్లరు వుండేవాడు. అతనికి ఓకుమార్తె. ఆమె మంచి అందగత్తె. అందమునకు తోడు తెలివి, చమత్కారం; కలది.

ఆమెతండ్రి (మిల్లరు) ఎప్పుడూ ఆమెగుణాలు పొగడుతూ వుండేవాడు. అతిశయానికి లేని మాటలు (డాబులు) కూడా చెప్పేవాడు.

ఒకనాడు ఘనుండి రాజుగారి దగ్గరకెళ్లాడు. రాజుగారితో మాటాడుతున్నప్పుడు తన కుమార్తెను గురించి చెప్పనారంభించాడు. అనేక మంచి గుణములుగలది. అని చెప్తూ, తనకుమార్తె గడ్డి పరకలనుండి బంగారం వడకగలదని చెప్పాడు.

ఈరాజు చాలా దురాశగలవాడు. బంగారమంటే ఎక్కువ ప్రీతి. అందుచేత 'ఆమెను వెంటనే యిక్కడకు తెప్పించు' మన్నాడు.

రాజుగారి అజ్ఞమీద ఆమెను తెచ్చారు. ఆమెను ఓగదిలోకి తీసుకవెళ్ళి, అక్కడ మోపులకొద్దీ గడ్డి పడేశారు. "అందుండి బంగారంతీయు" మని ఒక రాట్నము పడేశిపోయారు.

"సూర్యోదయమయేసరికి, ఆ గడ్డినంతటిని, బంగారంచేయకపోతే మరణశిక్ష విధింపబడ్తుంది" అని రాజుగారి శాసనం.

బీదపిల్ల ! తానలాచేయలేనని ఎన్నివిధముల చెప్పి, బ్రతిమాలుకున్నా, రాజు వినలేదు. అవన్నీ మోసానికి ఆడుతున్న మాటలనుకున్నాడు.

గదికి తాళమువేసి పోయారు. తన కాఅవస్థ రావటానికి కారణం, తనతండ్రిచెప్పిన డాబుమాటలే గదా అని విచారిస్తూ ఆగదిలో ఓమూల కూర్చుంది.

కొంతసేపు అయాక, ఆతలుపు ఎవరో తెరచినట్లయింది. చూచేసరికి వింతగొల్పు ఓపొట్టివాడు గదిలో ప్రవేశించాడు.

దుఃఖిస్తూన్న ఆమెను చూచి, 'నీ విలాఎందుకు విచారిస్తున్నావు?' అని అడిగాడు.

'అయ్యో! ఏమిటి చెప్పేది! ఈ గడ్డిని బంగారం చేయాలట ! లేకపోతే, మరణం విధిస్తారు. ఇది రాజుగారి ఆజ్ఞ. ఏంచేయ్యాలో నాకు తెలీదు.'

'నాకేం బహుమానమిస్తావు? ఈగడ్డిని బంగారంచేస్తాను!'

'ఇదిగో! ఈకంఠహారము !... ఏలాగైనా రక్షించవూ?'

'అలాగే! తే !'

ఆకంఠహారము పుచ్చుకుని, పొట్టివాడు గడ్డిదగ్గర కూర్చున్నాడు. రాట్నచక్రము సహాయాన్ని— సంతోషంగా— సునాయాసంగా— అంతటిని బంగారం చేశాడు.

రచయిత:

భమిడిపాటి

సూర్యోదయంకాగానే రాజుగారు వచ్చారు. గడ్డిస్థానంలో బంగారం వుండడం చూచి ఆశ్చర్యపోయారు. ఆమె తోడ్పాటున బంగారం ఇంకా దొరుకుతుందనే ఆశ లావయింది.

మళ్ళీ ఆపనికి నియమించాడు. ఓ పెద్దగదికి తీసుకపోయి, పూర్వంకన్న ఎక్కువగడ్డి వేసి బంగారంగా నడుకు'మని ఆజ్ఞాపించి పోయాడు.

నిస్సహాయమై, ఆపిల్ల మళ్లా ఏడుపు ఆరంభించింది కొద్దిసేపటికి, పూర్వపు పొట్టివాడు, మరల తలుపు తెరుచుకుని లోన ప్రవేశించాడు.

'ఈమారెలాటి బహుమాన మిస్తావు?'

'నాదగ్గరున్న ఈ రత్నపుటుంగరము.'

పొట్టివాడావుంగరం తీసుకుని, సూర్యోదయం అగుసరికి పనిపూర్తి చేసుకుని, పోయాడు.

ప్రాతఃకాలము, రాజుగారు వచ్చారు. సంతోషించారు.

'ఈమెను, మరోసారి, పరీక్షించాలి! దేనికైనా మువ్మారు గదూ? ఈమారు బంగారంచేస్తే, ఈమెను, నేను భార్యగా తీసుకుంటాను' అని ప్రతిజ్ఞ చేశారు.

ఎక్కువగా గడ్డివున్న, పెద్దగదిలో ఆమెనువుంచి పోయారు. ఒంటరిగా ఆమె వుండేసరికి, పొట్టివాడు ప్రత్యక్షం.

'ఈమారు, నాకేం బహుమాన మిద్దామనుకుంటున్నావు?'

'నాదగ్గరేమీ లేదు. ఏంచేయడమో, తెలీదు!'

'నువ్వు రాణివయేక, నీకు పుట్టే మొదటి కొడుకును, నాకిస్తావా?'

ఇది ఆయేపనికాదు అని తనలో అనుకుని, ఆసమయంలో రక్షింపబడేమార్గం మరేదీలేదు కనక ఆమె అలాగే యిస్తానని ప్రమాణంచేసింది.

పొట్టివాడు గడ్డినంతటిని బంగారం చేసిపోయాడు. మర్నాడు రాజుగారు, తనకు కావలసినంత, బంగారం దొరికినందుక సంతోషించి, తనుచేసిన వాగ్దానం ప్రకారం ఆమెను పెండ్లాడాడు.

కొంతకాలమునకు మహారాణి [మిల్లరుకుమార్తె] శుభప్రసవమయింది. కుమారుడు పుట్టాడు. ఆనందంతో ఆమాతృహృదయం, తానుచేసిన, భీకరప్రతిజ్ఞ మరిచిపోయింది.

ఒకనాడు, రాణి ఒంటరిగా, వుంది. పొట్టివాడువచ్చాడు. ప్రమాణంజ్ఞాపకం చేశాడు.

రాణి చాలావిచారించింది. తన్ను అన్నివిధాలరక్షించిన మహానీయుణ్ని ఈమారుగూడ రక్షించమని వేడుకుంది. కుమారునకు మారు రాజ్యములో ధనమంతా యిస్తానంది. కాని పొట్టివాడు ఒప్పుకోలేదు.

'నీకు మూడు దినాలుగడువు. ఈలోగా నువ్వు నా పేరు చెప్పగలుగుతే మరేం నిన్ను అర్థించను.' అని ఆఖరుమాట చెప్పేసి పోయాడు.

మొదటిరోజు—

పొట్టివాడువచ్చాడు.

'నీపేరు కామయ్య ...సోమయ్య... భీమయ్య............. ఈలా ఎన్నో దేవుళ్ల పేళ్లు చెప్పింది.

'కాదు'అని బుర్రఊపుతూ వెళ్లిపోయాడు,

రెండోరోజు—

పొట్టివాని పేర్లు, హాస్యపు పేర్లతో ఆరంభించింది.

'నిష్ప్రయోజనం !'

మూడోరోజు— తుదిదినము. ఆనాడు రాజుగారి సేవకుల్లో —వార్తాహరుడు— ఒకడు తిరిగి వచ్చాడు. రాజుకి చెప్పవలసింది చెప్పేశాడు. ప్రయాణంలో వింతలు రాణిగారితో ముచ్చటలుగా చెప్తున్నాడు.

'...మధ్యనుండు ఓ అరణ్యం. అక్కడకు చేరేసరికి రాత్రయిపోయింది. దగ్గరపర్వతం ఎక్కాను. కొండకి అవతలవైపు దట్టంగా, చెట్లువున్నాయి. మధ్యను ఓచిన్న గుడిసె. అక్కడ ఓపొట్టివాడు,— ఓకాలు కర్రకాలు—ఒంటికాలు మీద గెంతుతూ, పాడుతున్నాడు.'

'ఈదినమునపొంది రేపుపండించి
ఆనందమున నేను ఆడెదను
రేపు నేనొకబిడ్డ గొని తెచ్చెదను
నన్నామె యింక అడ్డగించలేదు
నానామ "మంగుష్ఠము"గుట ఆ
మె యేమెరుంగు?'

అని చెప్పాడు.

ఆమాటవినగానే, రాణి ఒక్క గంతువేసింది. సంతోషం పట్టలేక పోయింది. తన మెడలోని వజ్రాల హారం, ఆసేవకుని మెడలో పడేసింది. రాణిచేసినపని అర్థంగాక, ఆశ్చర్యపోయాడు వాడు.

ఆమీద నవ్వుతూ పొట్టివాడు ప్రవేశించాడు.

'నా పేరూ?'

'జూన్'

'కాదు!'

'టామ్'

'ఊహు!'

'అయితే నీపేరు "అంగుష్ఠం" కాదుగదా?'

'నీకెవరో మంత్రగాడు చెప్పాడు–' అని అరుస్తూ అతడు తన కాలు నేలపై గట్టిగా కొట్టాడు. అది భూమిలోకి పాతుకపోయింది. దానిని రెండుచేతులతో పైకి లాగాడు. అక్కడ పెద్ద మంట పుట్టింది. అంతరించింది.

మరలా, పొట్టివాడు, ఎవ్వరికీ కనబడలేదు.

మీ నా క్షి

మీనాక్షి విజయరంగ చొక్కనాథుని భార్య. ఇతఁడు మంగమ్మ పరిపాలించిన పిమ్మట ౧౭౦౬-వ సంవత్సరమున మధుర ఆంధ్రనాయకరాజ్యమునకుఁ బాలకుఁడయ్యెను. ఇరువదియాఱు సంవత్సరములు రాజ్యమును బరిపాలించి విజయరంగ చొక్కనాథుఁడు ౧౭౩౨-వ సంవత్సరమునం దిహలోకమున వీడెను. పిమ్మట రాజ్యభారము వహించుట కీతనికిఁ బురుషసంతతిలేదు. అగుటచే రాజ్యనిర్వహణభారమంతయు నొక్కపెట్టున విఱుచుకొని మీనాక్షి పైఁబడెను.

యథాశక్తిని ఆమె నాయకరాజ్యపరిపాలనము సాగింప దొరకొనెను. మధుర నాయకరాజవంశముతో రక్తసంబంధముగల బంగారు తిరుమలయను వాని పుత్రుని దత్తతచేసికొనెను. ఇతనిపేరు విజయకుమారుఁడు. ఈదత్తస్వీకారమున మీనాక్షికి నామె సోదరుఁడు వెంకట పెరుమాళ్ళమిత సాహాయ్యము చేసెను.

కాని ఈదత్తస్వీకారము రాజ్యాభివృద్ధికి దోహదము చేయలేదు. పైపెచ్చు మధురరాజ్య వినాశనమునకును, మీనాక్షి ప్రాణత్యాగమునకును కారణభూతమాయెను. చేదోడు వాదోడు కావలసిన బంధువులే మీనాక్షియెడ ద్రోహచింతనులయిరి. తనకుమారుని దత్తతచేసికొన్నదని విశ్వాసమైనలేక బంగారు తిరుమలయ్య యప్పటి మధుర దళవాయి వెంకటాచార్యులతో లాలోచియై మీనాక్షిని సింహాసనభ్రష్టను జేయుటకుఁ బ్రయత్నము సల్పెను. తిరుచనాపల్లి కోటలోఁ జొఱబడి మీనాక్షిని వెడలనడుపవలయుననువారి ప్రథమ ప్రయత్నము భగ్నమయ్యెను. మధురనాయక రాజ్యమిట్లు ౧౭౩౬-వ సంవత్సరమున గృహచ్ఛిద్రములతో వేగిపోవుచుండఁగా ఆర్కాటునవాబు తన కుమారుఁడగు సఫ్దరాలిని, అల్లుఁడగు చాందాసాహేబును మధుర,తంజావూరు రాజ్యములను జయించి కప్పము రాఁబట్టుటకై పంపెను. ఇట్లు మధురపై నెత్తివచ్చిన మహమ్మదీయులతో బంగారు తిరుమలయ్య చేతులుకలిపెను. అతఁడు సఫ్దరాలి కెంచరాని లంచములిచ్చెను. సందుదొరికినదిగదాయని సఫ్దరాలి మీనాక్షిపైఁ గత్తికట్టెను. అప్పుడు మీనాక్షి తిరుచనాపల్లి కోటలో రాణ్యము వేసికొనియుండెను; వేయికన్నులతోఁ గోటను రక్షించుచుండెను. ఇట్టి స్థితిలోఁ గోటను ముట్టడించి పట్టుకొనుట కలలోని వార్తయని అతఁడు నిశ్చయించి మోసము చేయఁ దలపెట్టెను. తిరుమలయ్య మీనాక్షిసందున నడచుచున్న తగాదా పరిష్కరించువానివలె నటించుచు సఫ్దరాలి ఉభయులవాదములు వినుటకని యొక సభ సమావేశపఱిచెను.

మీనాక్షి తురకవానిమాటలు నమ్మలేదు. ఆసభతో నామె యెట్టి జోక్యము పెట్టుకొనలేదు. లంచముతిన్న సఫ్దరాలి తీర్పు తిరుమలయ్య పక్షమునఁ జేసెను. తీర్పు ప్రకారము కార్యము నిర్వహించుభారము బావమఱఁది చాం

దాసాహేబునకప్పగించి అతఁడార్కాటునకుఁ బోయెను. అప్పుడు మీనాక్షి చాందాసాహేబుతో రాయబారము నడిపెను. సఫ్దరాలిచేసిన ఏర్పాటులు జరుగకుండఁ జూచిన చాందాసాహేబునకామె కోటిరూపాయ లిచ్చుటకు ఒప్పుకొనెను. చాందాసాహేబు వల్లెయనెను. ఏమైనసరే ఆమెను రక్షించుటకాతఁడు కొరాను నెత్తిని బెట్టుకొని ప్రమాణము చేసెను. అప్పుడు మీనాక్షి చాందాసాహేబును దనకోటలోనికి రావించి స్వాగతము చేసెను.

ఇంతలో మీనాక్షి తిరుమలయ్యతో సంధి గావించుకొనెను. అగుటచే నామె తిరుమలయ్యను, విజయకుమారుని సురక్షితముగా మధురకుఁజేర్చి వారికి చాందాసాహేబునుండి యేవిధమైన ప్రమాదమును సంభవింపకుండ జాగ్రత్తగానుంచెను. ప్రత్యర్థు లిరువురు సంధిచేసికొని స్నేహముతోనున్న సంగతి సాహేబునకుఁదెలిసినది. ఒకరితోనొకరిని ఢీకొల్పి యధికారము చెలాయించుటకు సాహేబునకు వీలుచిక్కినది కాదు. మీనాక్షి మోసముచేసినదని భావించి రోషము వహించి యాతఁడార్కాటునకుఁ బోయినాఁడు.

౧౭౩౬-వ సంవత్సరమునఁ దిరిగి చాందాసాహేబు మధురపై నెత్తివచ్చినాఁడు. మధురరాజ్యము నీతడవ జయించి తీరవలెనని అతని కృతనిశ్చయము. తిన్నఁగాఁబోయి తిరుచునాపల్లి కోటలోఁ బ్రవేశించి మీనాక్షికిఁగల శత్రువులనందఱిని సంహరింప నుద్యమించినట్లు నటించెను. మీనాక్షి యిది నిజమని నమ్మి చాందాసాహేబు చేతులలోఁ గీలుబొమ్మ యాయెను. చూచీచూడని మఱిపుతో నామె చాందాసాహేబు చేఁతల నంగీకరించుచుండెను. మధుర నాయకరాజ్య పరిపాలనమంతయు చాందాసాహేబు హస్తగతమయ్యెను. తిరుచునాపల్లియందు సాహేబుపలుకుబడి విస్తరించెను. గోవిందయ్య, రమణయ్య యను మీనాక్షి దళవాయుల నిద్దఱినాతఁ డెనుబదివేల ఆశ్విక దళముతోడను, మఱికొంత కాల్బలముతోడను దక్షిణాదికిఁ బంపెను. బంగారు తిరులయ్య చేతులలోనున్న దిండిగల్లు కోటను వారు పట్టుకొనిరి. చాందాసాహేబు సేనలు మధురాపట్టణముపైకిఁబోయెను. అచ్చట తిరుమలయ్య కొంతరాణువతో సాహేబు సేనల నెదిర్చిపోరెను. కాని తుదకు నోడి విజయకుమారునితోఁగలిసి పాఱిపోయెను.

మధురరాజ్యమంతయు మహమ్మదీయ సేనల కైవసమయ్యెను. చాందాసాహేబు స్వతంత్రించి పరిపాలన ప్రారంభించెను. అతఁడు చేసిన ద్రోహమంతయు మీనాక్షి కిప్పటికిఁ దెలియవచ్చినది. కాని కార్యములేదు. క్రుతిమించి వచ్చినది. కొరాను శిరమునఁదాల్చి చేసిన ప్రమాణమును బూదిఁగలిపి చాందాసాహేబు ఉచ్చనీచములు లేక మీనాక్షిని జెఱఁబెట్టెను. బ్రతికిఁ జెడ్డది కావున కారాగారవాస మా అంధ్రరమణీమణికి దుర్భరమనిపించినది. విషముత్రాగి యామె ప్రాణములు త్యజించినది.

౧౭౩౯-వ సంవత్సరము మొదలు అవిచ్ఛిన్నముగా సాగుచుండిన మధుర ఆంధ్రనాయకరాజ్యము నాఁటితోఁ దుదముట్టినది.

అయితే మధుర ఆంధ్ర నాయక రాజ్య వినాశనమునకు మీనాక్షి యెంతవఱకుఁ గారకురాలు? నిమిత్తమాత్రము. అండయైయుండవలసిన ఆమె దళవాయి శత్రువులతో కుమ్మక్కు అయినాఁడు. రాజ్యక్షేమాభివృద్ధికిఁ దపస్సు ధారపోయవలసిన ఆమె దత్తపుత్రుఁడును, ఆతని తండ్రియు ద్రోహచింతనులై కొంపమీఁదికిఁదెచ్చినారు. కొరాను శిరమునఁదాల్చి చేసిన ప్రమాణములను చాందాసాహేబు గాలికెగరఁగొట్టినాఁడు. అంతఃకలహములు, పరరాజులదాడి- వీనియందు తగుల్కొని యేరాజ్యము ముందుకు వచ్చినది? పైఁగా ‘సర్వముం దలంజేయు కాలమూర్తి’కూడ నామె కెదురు తిరిగినాఁడు. ఇఁక నామె యేమిచేయఁగలదు? కాలపురుషునకు దోసిలియొగ్గి కారాగారమున విషముత్రాగి మీనాక్షి దుర్భర జీవితమును దుదముట్టించినది.

ఒక్కొక్కచెట్టు విడిచినగాలిలో ఒక్కొక్కమహత్తు ఉండగలదు.

అశ్వత్థప్రదక్షిణాల అంతరార్థం

రావిలో రాగి కలదందురు.
రావిలో ఒకవిధమైన తేజస్సువుంది.
రావిద్రేళ్లు ప్రాకిన బావినీరు ఆత్యుష్ణకరమైంది.
రావిచెట్టుగాలి కొన్నివ్యాధులకు చాలామంచిది.

వ్యాసకర్త :
పుచ్చా వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి

కాయకమలములు అనేకవిధములు. అందులో రోమకూపముల ద్వారా వెడలు మలముకూడా ఒకటి. ఈమలము ఆవిరిరూపముతో వెడలునప్పుడు మనకు దృశ్యము కాదు. నీరుగా వెడలునప్పుడు మాత్రమే మనము చూచెదము. ఈ నీటిని చెమట అందుము. మనకు ఎల్లప్పుడు చెమటపోయదు. ఆవిరి మాత్రము రోమకూపములనుండి సర్వదా వెడలిపోవుచునే యుండును. ఈ ఆవిరిని ఎటూ పోకుండా అడ్డగించితిమేని అది నీరు (చెమట)గా మారగలదు. ఆపాదమస్తకము కనుపించకుండునట్లు ముసుగు పెట్టినప్పుడు మనకు చెమట పోయుట కిదే కారణము.

పాత్రితో నీటిని కాచునప్పుడు కొంతతడవునకు ఆ నీరు ఆవిరిగా మారి పైకిలేచి పాత్రిపైనున్న మూత అడ్డురాగా తిరిగి నీరుగా మారి పాత్రలో బడును. అదేవిధముగా రోమకూపములనుండి వెడలు ఆవిరిని అడ్డగించినచో అది చెమటగా మారగలదు. ఈ ఆవిరి సక్రమముగా అనుదినము రోమకూపములనుండి వెలుపలకు రానిచో మన ఆరోగ్యమునకు భంగము కలిగినట్లుగా నెంచవలెను. అందువల్లనే రోగికి చెమటపోయుట సులక్షణ మందురు.

మానవదేహమునకేగాక చెట్లుమున్నగువాటికికూడ ఈధర్మము గలదు. అతిసూక్ష్మములైనందున చెట్లకుండు రూపములు మనకు కనుపించవు. అంతమాత్రమున మనము నాస్తికులముగా తయారుకాకూడదు. చెట్లుకూడా వాయుభక్షణము చేయఁగలవు. అట్లే అవి వాయువును విడుచును. కొన్నిచెట్లు ఒకప్పుడు ప్రాణవాయువును, ఒకప్పుడు బొగ్గుపులుసువాయువును వదలును.

వేపచెట్టు పగలు ప్రాణవాయువును, రాత్రిపూట బొగ్గుపులుసు వాయువును విడుచునందురు. బహుశా ఆ కారణముచేతనే రాత్రిళ్లు వేపచెట్టుక్రింద పరుండకూడదనెదరు. చింతచెట్టుగాలిని ఎప్పుడును పీల్చకూడదని శాస్త్రజ్ఞుల అభిప్రాయము. చింతకు సున్నమును చంపు స్వభావముగలదు. మనము తీసుకొను ఆహారపదార్థములతో సున్నముగలదు. ఆసున్నమువలననే మన ఆహారమురక్తముగామారుట. చింతగాలిగాని, పులుసుగాని, మన దేహములో సున్నమును చంపినప్పుడు రక్తము విరిగిపోవును అందువలననే ఆయుర్వేదవైద్యులు రోగికి పులుసు పనికిరాదనెదరు. అంతమాత్రమున దేహమునకు పులుసుతో నిమిత్తము లేదనిగాదు. అప్రస్తుతమగుటచే దానిని ఇక్కడ వివరించుటలేదు.

పసుపును, సున్నమును కలిపిన ఎఱ్ఱగా రక్తమువలె పారాణి యగును. అందులో కొంచెము చింతపండును కలిపినచో సున్నమును పులుపుచంపినందున ఎరుపు విరిగిపోయి పచ్చగా నగును. పసుపు నిలి

చినది. చింతపండు దేహములో కూడ ఇదేమాదిరి చేయును.

ఒక్కొక్క చెట్టు విడిచినగాలిలో ఒక్కొక్క మహత్తు ఉండగలదనుటకు పైనిదర్శనములు చాలుననుకుంటాము. చెట్లన్నిటిలోను అశ్వత్థము (రావి) చాలా శ్రేష్ఠమైనదని గీతలోకూడా కలదు. రావిలో రాగి కలదందురు. సూర్యగ్రహమున కిది ప్రధానములని వింటాము. కాబట్టి రావిచెట్టులోగూడ ఒకవిధమైన తేజస్సు ఉన్నట్లుగా గ్రహించనగును.

మన ఆహారవిహారముల ననుసరించి మన దేహతత్వము వాయురూపేణ ప్రక్కనున్న వారికి వ్యాపించునట్లు చెట్టులోని తత్వము చెట్టువిడుచుగాలిలో కలసి వెలుపలకు వ్యాపించును. రావివేళ్ళుప్రాకిన బావిలోని నీరు అత్యుష్ణమున్నయంశమును మన మెరుగుదుము.

రావిచెట్టు ప్రాతఃకాలమందు విడిచేగాలిని దేహమునకు సోకునట్లుగా కొన్నిదినములు ప్రదక్షిణములుచేసినచో కొన్ని విధములైన వ్యాధులు నివృత్తికాగలవు. అట్టి సందర్భములో రావిచెట్టు మొదట కూర్చుండిన చాలదా యని కొందరు శంకించవచ్చును. చెట్లువిడిచిన గాలి దేహమునకు విసురుగా కొట్టుకొనవలయును. మరొకగాలి చెట్టు విడిచినగాలిలో కలియకూడదు. ప్రదక్షిణముగా తిరుగుట(Motion) లో గాలి శరీరమునకు ఉసి (Force) గా తాకును, వర్తులముగా ప్రదక్షిణముచేయువారు ముందునడుచునప్పుడు తమముందువైపున ఉండు ఆకాశములోనివాయువు అప్పటికప్పుడే తాము వదలివేసిన తమ వెనుక భాగమునకు సర్దుకొనుచుండును. ఈ విధిగా ప్రదక్షిణము చేయునప్పుడు చెట్టు చుట్టు వాయువు ఒక కడియము వలె ఏర్పడును. ఈ కడియము వాయువుతో నిర్మించిన ఆవరణగా నుండును. గానుగరాతిముందు సున్నము కదలినప్పుడు ఆ సున్నమునకు చివరసున్నము నీళ్లు వగైరా గానుగరాతి వెనుకవైపునకు సిద్ధమైన విధమున ప్రదక్షిణము చేయువారిముందు ఆకాశములో కదలికవలన ఒక స్థానమందలి వాయువును మరియొక స్థానమునకు నెట్టుచూ తుదకు ఆ వాయువు ప్రదక్షిణముచేయువారి వెనుక వైపునకు సిద్ధమగును అప్పుడు రావిచెట్టు విడిచిన వాయువుమాత్రము మనకు సోకుచుండును.

ప్రదక్షిణము చేయువారికి కొన్ని నియమములు గలవు. అట్టివానిలో ఒకదానిని గూడ శాస్త్రజ్ఞులు వ్యర్థముగా చెప్పియుండలేదు. రోగికి మందుతోపాటు పథ్యాదు లెంత యవసరములో ఈ చికిత్సావిధానమునకు నియమములు అంత అవసరములు.

మన చేతివ్రేలిని మాటిమాటికి నోసటికి సూటిగా తెచ్చుచుండిన కొంతసేపగునప్పటికి నోసటనొప్పి రాగలదు. వ్రేలు నోసటికి దూరముగా నున్నను వ్రేలువద్దనుండి నోసటివరకు ఆకాశములో ఒక జాడ ఏర్పడి నోసటికి తగిలినందుననే ఈ నొప్పి కలుగుట. సూక్ష్మదృష్టితో విమర్శించిన శాస్త్రములు అర్థముగాగలవు.

ప్రదక్షిణములు చేయునప్పుడు గూడా నోసటికితగిలినవాయువువలె మన దేహమునకుకూడా రావిచెట్టు తత్వముతోగూడిన గాలి తగులును. కొన్నిటికిమాత్రమే రావి ప్రదక్షిణములను చెప్పిరి, కొన్ని వ్యాధులకు వేపచెట్టు అనుకూలించగలదు. బాలురు మన చుట్టూతిరిగిన పూర్వులు కోపపడెదరు. దానికి కారణమును పాఠకులు ఇప్పుడు ఊహించగలరు.

చెట్లకు పుట్టలకు మ్రొక్కెదరని కొందరు మనలను హేళనచేయుదురు. పైగా అట్టివారు తమ సంశయములను నివృత్తిచేసికొనుటకు ప్రయత్నించరు. చెప్పినా వినరు. తమదే సిద్ధాంతమనుకొనెదరు. పాశ్చాత్యులకు యదార్థమును బోధపరిచిన నమ్మెదరు. కాని పాశ్చాత్యుల ననుపించుకొనవలెనని ప్రయత్నించు మనవారు మాత్రము మనము చెప్పినను వినరు. వారికి పాశ్చాత్యులచేతనే హితోపదేశము చేయించవలసియుండును. ఈ చికిత్సావిధానమును ఆధ్యాత్మికముగా గూడా సమన్వయము చేసికొనవచ్చును.

—(దివ్యవాణి.)

ప్రకటనప్రభావము

[ప్రకటనలను గురించి ఇటీవల ఈవ్యాసకర్త ఆల్ ఇండియా రేడియోలో ప్రసంగించివుండెను. ఆ ఉపన్యాసభాగములు కొన్ని ఈవ్యాసమున ఉపయోగింపబడినవి. ఆధునిక యుగపు వ్యాపార విషయాలతో ఏమాత్రము పరిచయము ఉన్నవారికైనా ప్రకటన ప్రభావము అనుభవ పునరుక్త విషయం. ఆ విషయం ఈ వ్యాసకర్త ఇందు చమత్కారంగా ప్రస్తరించెను.]

రచయిత :

అత్తిలి సూర్యనారాయణమూర్తి

'కవులతో వైరమ్ము గనిన కీడు!' గంటంపట్టగలవాడికల్లా యిచ్చారు యీ బిరుదు. ఒక్కమాటలో, రచనానైపుణ్యం, తద్వారాకల్గే ఫలితాలు చెప్పబడ్డాయి. తాత్కాలిక శారీరక విజయాన్నేగాకుండా, మానసిక పరివర్తన జయాన్నీ, సంపాదించిపెట్టే సమ్మోహనాస్త్రంగా, ఈ ప్రకటనా ఆయుధాన్ని, ఉపయోగించుకొనే నేర్పు అనాదినుంచీ వస్తూనేఉంది. ఈ అస్త్రానికీ రెండువైపులా పదునుంది.

భారతకారుడన్న ప్రతిపలుకూ నేటికీ నిత్యజీవనాల్లో తరలిస్తూనేవుంది. అప్పుడు గంటంచేసినపని యిప్పుడు కలం సాగిస్తోంది.

వ్యక్తిగానీ, వ్యవస్థకానీ మంచిగానో, చెడ్డగానో కలకాలం నిలచిపోయేటట్టు చిత్రించే భావాలకూర్పుగల నేర్పును (Advertisement) ప్రకటనాచాతురి అనుటలో తప్పులేదు. ఈకీలకం రాజనీతిగా బోధింపబడినా, నేటి ఆర్థిక సామాజిక పరిస్థితులను బట్టి ప్రజాహిత జీవనంలో ఒక అంగంగా ఒప్పుకు తీరాలి.

వ్యవహారాల్లో ఎంతో, వ్యవసాయానికీ అంతగానే—రాజుకీ, బంటుకీ సమంగానే, నాడూ, నేడూకూడా యీప్రచురణశాఖకి (Publicity or Advertisement) అంత ప్రాముఖ్యం, బలం ఉన్నాయి.

ఇక్ష్వాకులనాటినుంచీ ఉన్న యీ పద్ధతికి మచ్చులు :

చరిత్రకు ఆధారాలైన స్థూపాలు, కట్టడాలు, వీరత్వం, ఔదార్యం వెల్లడించే కృతిపతి వర్ణనాఘట్టాలు, తామ్రశాసన రేకులూ, యివన్నీ నేటిఎడ్వర్టయిజుమెంటుకి ఒరవడి పెట్టిన గురుస్థానాలు కావంటారా? కోరుకొండదేవాలయంపై చికిలీచేయబడ్డ రామాయణం, ఎల్లోరా, అజంతా, శిల్పచిత్తరువులూ, తిరుమలనాయకుని నగరుసౌరూ, నాటి సౌందర్యాలకూ, ఆశయాలకూ మచ్చుముక్కలైనాయి; శాశ్వతంగా విరచింపబడి- మనుజులు మనకపోయినా వారిహస్తకౌశలం నేటికీ విన్నాణమే!

ఆబడులలోనే చదువుకున్న నేటి ప్రచురణ నైపుణి, చచ్చినా శాశ్వతంగా కీర్తికి రేవులాజే స్వాభిలాషతో లేకపోయినా, కాలగమనిక ననుసరించి, ఉత్పత్తిసాధనాలైన పరిశ్రమలూ, వస్తువులూ, దూరభారాలు కుదింపబడ్డ, ఈ రోజుల్లో, విరివిగా గుణవర్ణనలతో ప్రతి వార్తాపత్రికల్లోనూ, సినిమాల్లోనూ, యితర సాధనాలూ వెతకుకొని ప్రజల కళ్లల్లో పడుతున్నాయి.

ఇందులో కవికీ, చిత్రకారునికీ సమంగానే పంపుళ్లు. ఒకేవిషయాన్ని అక్షరకూడికతో మానసికంగా చవులూరిస్తాడు కవి; దాన్నే జిలుగుపనితో కళ్లు కుట్టేటట్టుచేస్తాడు చిత్రకారుడు. ఇద్దరికీ సమన్వయం ఉంటేసరే. లేకపోయిందా, వ్యంగ్యంగా కొంచెం ముక్కుసాగించాడా, మాతి విరుపులు అప్పుడే పుట్టుకొస్తాయి. ఈయిద్దరూ- మంచికైనా చెడ్డకైనా- బొమ్మా బొరుసూ లాంటివారు.

శాశ్వతకావ్యాలయ్యే కవి కళానికీ అంత బలంవుందని వ్యాసభగవానుడు ఊరికే అన్నాడా మరి? చెప్పొచ్చిందింతా ఎందుకంటే భావనా బలంగల వ్రాతలన్నీ, ఏదోవొక విశిష్టత సూచించటానికని Advertisement —ప్రకటనా— సాధనాలే అని.'

నాటి తీరులలో :

పారసీకహాయాల ప్రాగల్భ్యం

ఉత్ప్రేక్షించాలంటే, నేడు (ఆస్ట్రిలియా) 'యాపుల్సు' పౌన్సులాది కురిసే రక్తకణాలకి అంతుందా? ప్రాణం యింకెక్కడ! (Blood Transfusion given up ! ?)

మొగలితుర్రు సంస్థానంలో (ఏనాటి సంగతో) చేసిన 'సీతాంకుశరసం' కొప్పిని, గజగజలాడించే చలికాలంలో కుండనిండా నీళ్లుపోసి రాత్రి ఏడుగంటలకు ఆకుండలో యీకొప్పిపడవేసి, చుట్టూ తడిగుడ్డ కప్పిఉంచి ప్రొద్దున్నే చూస్తే, ఆకుండకు పట్టిన శీతం హరహరా అంటూ హరించిపోయి ఒక్క చుక్కైయినా నీళ్ళు ఉండేవికావు! కొప్పిమాత్రం అల్లాగే వుండేదట!

ఈరోజుల్లో చెప్పాలంటే :

'హిట్లరేమన్నాడూ? తనవద్ద ఏదో మనుజులకు మారణయంత్రం ఉందనా? అది వట్టిమాట; ఎవరెరుగుదురు? కాని మాదగ్గరమాత్రం మనుష్యుల్ని బ్రతికించే మహాప్రసాదం మందు -లేహ్యం- ఉంది. ఆనేపల్కులు వినటంలేదూ?

ఇంకోటి. నేటి ప్రకటన తమాషాలకి ప్రతి. విజ్ఞానం నూతనంగా కనిపెట్టిన వరం!! (A Scientific Discovery !) నిద్రలేచేసరికి ఉదయాన్నే, ముందుగా సరాసరి దగ్గఱలోవున్న పూలమొక్కల్ని, ఏపుగా పెరిగే పచ్చటి ఆకుల్ని చూడుము! ఉషఃకాల చంద్రికలలో నుంచి వచ్చే రాగసంపద, ఆకుల్లోని 'క్లోరోఫిల్'ను ఉజ్వలితంజేసి నీకు కనపడకుండానే, నీకంటిదోషాల్ని హరించేస్తుంది. చూడు! ఎన్నడూ సులోచనాలు -కృత్రిమసాధనాలు- అవుసరమే లేదు.' ఇది Nursery వారు స్వల్పంలో ప్రజాహితంగా చేసే సేవకదూ?

తద్దినాలల్లో ఒక్క ఆకుకూరైనా ఉండాలంటూ ఏముసలమ్మైనా జ్ఞాపకపరుస్తుంది. అది జీర్ణకారకమనీ, ఉదాత్త భోజనానికి విరుగుడు అనీ నిత్యజీవితంలోకి ప్రతిపాదించారు.

సరే చూడండి! ఆకుపొరల మడతలే ఉంటాయి. నిజానికి తరుక్కునేందుకు -స్త్రీలకు- చేతికి ఉసులుగానూ ఉంటుంది. పైత్యప్రకోపాన్ని అణచే, కమ్మని వస్తువు—పులుపు కాదు, జ్ఞాపకం ఉంచుకోండి!— కాబేజీ! అబ్బే వట్టి తోటకూరరా? అని యీసడించనూ యీసడించరు, భోజనప్రియులు!

'నల్లని దేమి ఖేరి? మృగనాభిది గొల్లడ!దీన్ని తిందురా?'అనిబజారులో కుప్పలాది అమ్ముడుపోయిన కస్తూరినిగూర్చి అమాయకప్రశ్నల్లో, అంత విశేషంగా సరఫరాకాబడ్డ రాజ్యవిశేషం సూచించాడు కవి; ఏతెన్గురాయల అఖండ వైభవాన్ని తిలకించో. ఒక్క పలుకు నోట్లో వేసికుంటేగాని, వూసికొంటేగాని, కగ్లే ఆనందాన్నీ వర్ణిస్తాడు.

ఏది తప్పుతుంది యీరోజుల్లో. యిది లేకపోతే మనుగడలేదు అని చేతిలో కాసు కన్పడితే తప్పక సేకరించాల్సిందే. ఏమంటారా? వినండి. ముద్దులు! ముద్దులు!! దొంతరముద్దులు!!! ఒక గ్లాసు నీటిలో- స్వచ్ఛమైన,గాజుగ్లాసు మేమే సప్లయి చేస్తాంగా ఉచితంగా !- రెండు మూడు చుక్కల ద్రావకం కలిపి పుక్కిలించుడు. మీ అదృష్టమునకు అంతుందా? మీసతీమణి ముద్దు దొంతరల సీలు మీ అధరకవాటానికి !...కాదని రుజువు చేస్తే కలకాలం దాసోహం...ఏం? ... ఇది రుచించదూ? దొరకేచోటు వెతుక్కుంటూపోరూ ?

'ఇంతెందుకు? ఉత్పత్తిదారునికిగాని, అసరుకు విడుదలచేసే వర్తకునికిగాని, ఎక్కడ ఎట్టి వీల్యూ, లాభాలూవుండి, అందుబాటు సౌకర్యాలున్నాయో, సర్వతోముఖంగా ప్రచురణ సాగించుటలో ప్రచారకసాధనమై ప్రజలు తెలుసుకునేటట్టు వర్తించే చక్కటి పనిముట్టు యీ Advetisement. దీన్ని విరాట్ స్వరూపం అంటామంటారా? అనండి!'

'ఒంటికి పెట్టింది,ఇంటికి పెట్టింది వట్టగుల్ల' అయితే అవుతుందేగాని, సూటీగా పదలాలిత్యంలో, లేకపోతే, కళాస్వరూపంలో, వస్తువు గుణగణాల్ని చిత్రించి ప్రచురించుట కయ్యే ఖర్చును, అది తనది తనకు భర్తీకాగా, పిల్లపిల్ల తదనంతరం, మీభుక్తికి లోటులేకుండా సంపాదించిపెట్టేసాధనం అవుతుంది.

మరో ఉదాహరణ చెప్తాను :

'అన్నా దష్టగుణంపిష్టం, పిష్టాదష్టగుణః పయః' అన్నారామరి...ఎక్కడో (చైనాలో) ఉన్న 'సోయాబీన్సు' మాహాత్మ్యం 'పయాదష్టాదశగుణః' అనే కనక వర్ణించి, వాటిలో సారం నాలుకకి తగులగానే ఆ 'సెలైవా' ఏమోస్తరుగా ప్రతి అవయవానికీ, సరసరా బలాన్ని మోసుకుపోయి అందిస్తుందో, స్త్రీ పురుషబొమ్మలువేసి 'బాణం' మార్కులు పెట్టి చూపిస్తోంటే కాణాదాది ఋషులే బ్రతికుంటే వీటికోసం వెర్రివాళ్లలా తపస్సుల్ని విఘ్నంచేసికోక పోయారా?

ఇంకో విశేషం.

సనాతన కేశఖండనశాల!! శిష్టాచారులకే ప్రవేశం! దక్షిణసహా తెంచేయాలి! అంటే రోజా పళ్లు నైవేద్యానికి వస్తాయి.

స్వర్గానికి మెట్లు. స్థలమహాత్యం గ్లేజు కాగితాలపై బొమ్మలువేసి ఊరూరా పంచిపెత్తే... ఆల్ రౌండు ట్రిప్పులకు కూర్చుని శేవలేని ముసలమ్మా మూట కడ్తుంది.

ముఖ్యమైన దోటుంది చెప్తా నాల కించండి.

'వేగుచుక్క! పుక్కిటిపురాణం కాదు. కులీన, ప్రమోదాభాయి. గణేష్‌లు. ఆహుతులై పొయ్యారు! జనం విరగపడి బీభత్సంగా పరుగులిడ్డారు. అయ్యో! మీరు చూడనేలేదా! తీరా చూసేసరికి. కైలాస్ స్టూడియోస్‌వారి కమనీయ చిత్రం! ఈఫిలింకై ప్రజలు ఎప్పుడెప్పుడని ఉవ్విళ్ళూరుతూండరూ?'

ఇంతకన్నా అందరికీ కావల్సిం దో టుంది. ఏదంటారా? పాల అల్కాలు పోగొట్టి ప్రణయం తెంపులేకుండుటకూ ...చూసిందల్లా జేబులోవేసికునేందుకు సంచీనిండే కనకవర్షంకురిసే శ్యమంతక మణి! మహర్షి ప్రోక్తం! ...తాయెతు! పూజకీ పోష్టుఖర్చులకు పదహారు అణాల పోష్టుబిళ్ళలు పంపుడు...ఇక చూడండీ చేతిలో ఘల్లుమనకపోతే మనకి...ఆమాటలో వుంది మజా.

అసలు మీగృహలక్ష్మి ఎడమొగం, పెడమొగంగా ఉండటం కనిపెట్టారా? స్త్రీచిత్తం తెలిసికోటం కష్టమే!—మేం చెప్తాంవినండి! కొంగ్రొత్తగా పారిస్‌నుంచివచ్చి, నిన్ననే మేము బేలు విప్పిన సిల్కు, ఎంబ్రాయిడర్, వెన్నెల నురుగు సింగారంచిందే, కుచ్చెళ్ళజీరాడే 'నాకాన్' చీర మీపక్కయింటిపడుచు వయ్యారాన్ని యినుమడింపచేసింది. ఈ ఈవిషయం ఎంతత్వరగా గ్రహిస్తే మీకు అంతసౌఖ్యం! అని అననీండి. అప్పు దొరక్కపోతే నెలాఖరుజీతం వచ్చేదాకా, ఆబేలు తెప్పించిన షాహుకారు వద్ద ఆచీరలుంటాయో లేదో, కనీసం, ఒక్కటి అట్టేపెట్టే ఏర్పాటైనా చేసికుందామని కుతూహలపడని సరసులుంటారా?

ఇల్లాగే మృణ్మయపాత్రకీ, పింగాణీకీ, గాజుకూ, సబ్బులకూ, చాక్‌లైట్లకూ, గాలితగిల్తేనే గడ్డకట్టుకపోయే ఆహార పదార్థాలైనా, 'పిండి'కీ, ఘడియారాలకీ ఆఖరుకి యిటుకలకూ, కూడ చెప్పొచ్చు. "తినగా, తినగా చేదూ, తీపిగానే మారవచ్చు. చెప్పగా, చెప్పగాకాని, ఏవస్తువులోని విలువా, అవుసరం, మనకు తెలియక పోవచ్చు.

విడుదలనుబట్టి తయారుచేసేవారూ, అమ్మేవారూ, తద్వారా చౌకఅయ్యే రీతుల్ని అనుసరించి, కొనేవారూ, కూడా ఎప్పటికప్పుడు 'తైలధారవతు' సాగిపొయ్యే ఈప్రచురణవాహినిని జీవితావుసరంగా ఎన్నుకుంటున్నారు. తప్పదు.'

ప్రచురణే నిలిస్తే బ్రతుకులే పంచలపాలవుతాయన్న రోజులివి. ఇది మన ఆర్థిక, సంఘ, వ్యక్తిధర్మాలకు జీవపోషక ద్రవ్యం.

ఐతే చదువుకొన్నవారు తక్కువగా వున్న మనదేశంలో, అనుకున్నట్టుగా గవర్నమెంటు కార్యక్రమం కొనసాగి ఈ 'Radio' ఆకాశవాణి యంత్రాలు ఊరూరాకాని, దగ్గరఊళ్ళకు కొన్నింటికి కలసిగాని వెలసి పనిచేస్తూంటే ఈ Advertisement శాఖకూడా ఒక అంగంగా ఇందులో చేరిస్తే, అక్షరాలురాని కోటానుకోట్లకు దీని ఫలితం అందించిన వారవుతారు.

'కత్తిచేయలేనిపని గంటం'— అహంకలం చేస్తుంది. కత్తికాపుదలకానూ కాదు, సర్వరక్షణా కాదు. అందుకే అది త్యాజ్యం. కలమో! శాశ్వతంగా కీర్తి, ప్రస్తుతానికి పుష్టి, బలం. అవుసరానికి అన్నీ సమకూరుస్తుంది. ఈవిషయంలో పూర్వాన్నించీ యిది రాజానుమతంగానే వుంది.

అందుకే వ్రాతకారుని అంతగా శ్లాఘించాడు. కొద్దిగా భయమూ పెట్టాడు లెండి, వ్యతిరేకుల్ని—వ్యాసభగవానునిది దూరదృష్టి.

మీకు తెలుసునా?

ప్రపంచంలో వివిధదేశాల్లో చరిత్రకు తెలిసినంతవరకు ఇంతవరకు 2250 మంది రాజులు పరిపాలించారు.

వారిలో

300 మంది పదభ్రష్టులయ్యారు.
134 మంది హత్యచేయబడ్డారు.
123 మంది యుద్ధంలో బందీలుగా చేయబడ్డారు.
108 మంది ఉరితీయబడ్డారు.
100 మంది యుద్ధంలో చనిపోయారు.
64 మంది బలవంతంగా సింహాసనం నుండి దింపివేయబడ్డారు.
28 మంది ఆత్మహత్యచేసుకున్నారు.
25 మంది చిత్రవధచేయబడ్డారు.
23 మంది పిచ్చివారు, నపుంసకులు అయ్యారు.

మణిమాల

౨౪౦-వ పేజీ తరువాయి.

పాటు పల్లెప్రాంతాలలో రోజూ అరగంటమాత్రమైనా పికారుపోవడం మీలో నిద్రాణమైవున్న ప్రణయశక్తుల్ని రేకెత్తచేస్తుంది.

మామూలుగృహస్థజీవితం కొంతకాలం దీకి విసుగుపుట్టించవచ్చును. తనయింద్రియాలనూ, వాంఛలనూ ఉద్రిక్తపరుపగలిగిన నూతనవ్యక్తులను ఆసించడం నైజమే. మోహాన్ని ప్రకోపింపచేసే యీయెర పెద్దదగుటవల్ల నీవు గొప్పనిర్ణయాలకు రావలసివుంటుంది. ఇతరత్రా నీకు వలపు కలిగిన వెంటనే నీభార్యతోనే యెక్కడికైనా వెళ్లు.

నీదాంపత్యసౌఖ్యాన్ని అది కాపాడుతుంది. నీభార్యకంటె అధికురాలుకాని దానివలలో పడకుండా నిన్ను గత్తిస్తుంది. వేరువిధంగా చెప్పవలసివస్తే రెండవసారి, మూడోసారి, అవసరమైనట్లయితే నాలుగోసారి కూడా నీ భార్యతోనే విలాసయాత్రలు సాగించు.

(అనువాదము.)

—కాశీరాజు రామమోహనశర్మ,
బి.ఏ.

* * *

పొగాకు.

పొగాకులోని ముఖ్యమైన విషపదార్థము నికోటైన్. అది దేహములో ప్రవేసించినతరువాత చేయుకీడులను ఆలోచించుటకు పూర్వము దానినిగురించి కొన్ని విషయములు తెలిసికొందాము.

పొగాకును వాడుటచే కల్గువిషమును (నికోటైనును) 2 భాగములుగా విభజించవచ్చును.

మొదటిది సద్యోవిషము. ఇదికల్గుటకు కారణము మితిమీరి పొగత్రాగుటయే. దీనివలన చాల ప్రమాదమైనవ్యాధులు కల్గును, కొన్ని సమయములలో ప్రాణహానికూడ గలుగవచ్చును.

రెండవది దినములపేరిట దేహమందు కూడునట్టిది. మితముగా త్రాగిననూ కొన్నాళ్ళకు విషము దేహమందు సమకూడుటచే కాలజబ్బులను కలుగచేయును.

బ్లాటిక్ అను ఒకశాస్త్రజ్ఞుడు ఈ నికోటైన్ యొక్క శక్తిని కనుగొనుటకుగాను కొన్నాళ్లు దానిని కుక్కలకు వాడి చూసెను. ప్రతిదినము 2-3 గ్రైనుల చొప్పున 3 రోజులు ఇవ్వగా కొన్నిరోజులకు వాటికి గుండె బలహీనమై పోయి సక్రమముగా పనిచేయుట మానివేయుటయు ఆకలినశించుటయు అజీర్ణ విరేచనములు అగుటయు, దంత మాంసములు ఉబ్బుటయు సంభవించినవి. మరికొన్ని దినములు గడుచుసరికి గ్రుడ్డితనము, చెముడు గల్గి చాల బలహీనస్థితికి వచ్చి మరణించినవి.

కావున దీనిప్రభావము మనకు విశదము.

నికోటైన్ లో మరియొకవిశేషము కూడగలదు. అది శరీరముయొక్క ఉష్ణమును టెంపరేచర్ను తగ్గించును. కాబట్టియే పొగపీల్చు వారలు సాధారణముగా ఎక్కువచలికిగాని వేడికిగాని ఓర్వలేరు. వారు తరుచుగా స్వప్నప్రమత్తులై కూడ నుందురు.

కనుక మనము నికోటైన్నుగురించి చాలవిషయములు తెలిసికొంటిమి. ఇక అది దేహములోప్రవేసించి ఏఏశరీరావయవములకు ఎట్లు కీడుచేయునో పరిశీలింతము :

1. చుట్టయొక్క రాపిడిచే పెదవులు పుండగును (సాధారణముగా మితిమీరి త్రాగువారలకు)

2. పొగత్రాగుటచే దంతములు నల్లబడి దంతమాంసములుబ్బి చూచుటకు అందవిహీనముగా కనుపడును.

3. నాలుకయందు కూడ చిన్నచిన్న పుండ్లు ఏర్పడి కొన్నిసమయములలో ఒక తెల్లనిపొరకూడ ఏర్పడవచ్చును.

4. పొగత్రాగువారలకు గుండె చాల బలహీనముగానుండి సక్రమముగా పనిచేయకయుండును. వారలకు రక్తప్రసరణ జాస్తియగునందున నాడివేగగమనమునుగల్గియుండును. ఇందుకు నిదర్శనముగా ఏడ్వర్డుస్మిత్ అనుఒకవైద్యుడు తనకు ఈవాడుక లేకపూర్వము నాడీగమనము నిమిషమునకు 74 ఉండినదని వాడినకొన్నాళ్ళకు 112 కు హెచ్చినదని తెలియపరచియున్నాడు.

5. ఈవిషము శ్వాసకోశమందు ప్రవేశించి గొంతురాపు, గొంతుపుండు. దగ్గు, ఇత్యాది వ్యాధులుకల్గును.

6. జీర్ణశక్తి నిచ్చుటకుగాను తయారగు జఠరరసమును ఇది వృద్ధిచేయును. అందుచేత పొగపీల్చు వారలు జీర్ణశక్తి గల్గుటకుగాను భోజనానంతరము త్రాగుదురు, కాని చాలకాలము గడుచుసరికి వారికి జీర్ణశక్తి మందగించి మరింత ఎక్కువగా పొగాకు త్రాగసిదే జీర్ణము కాకుండుట కూడ తటస్థించును. క్రమేణ ఆకలి

పూర్తిగా నశించి అజీర్ణవ్యాధి కల్గును.

7. పొగత్రాగుటచే కల్గు జబ్బులలో ముఖ్యమైనజబ్బు కండ్లజబ్బు. సద్యోవిషముచే గ్రుడ్డితనము కూడ కలుగ వచ్చును.

8. సద్యోవిషముచే పక్షవాయువు, ఉన్మాదము అను వ్యాధులుకూడ కల్గును అనుటలో సందేహము లేదు.

ఇందుకు తార్కాణము కలదు.

1830 లో ఫ్రెంచిదేశములో 11,000,000 కిలో గ్రాములు పొగాకు ఖర్చుఅయినపుడు అక్కడ 8000 మంది పిచ్చివారుండిరట.

1862 లో 28,000,000 ఖర్చు అయినపుడు 44,000 మంది పిచ్చివారుండిరట.

(ఆయుర్వేదచంద్రిక.)

—పిడూరి కామేశ్వరరావు.

* * *

సోమలదేవి.

సోమలదేవి 'గుణారామ'; 'జగదేక సుందరి'; 'మత్తేభమందగమన'; 'సారంగనేత్రి'; 'బిససదృశభుజ'; రాజరాజునకును రేవలదేవికిని కూతురు.

క్రీస్తుశకము ౧౦౨౨-వ సంవత్సరము మొదలుకొని ౧౦౬౩-వ సంవత్సరము వరకు నలుబదియొక్క వర్షములు రాజమహేంద్రవరము రాజధానిగా ఆంధ్రచళుక్యరాష్ట్రమును పరిపాలించి తెనుగు నిలిపి ఆంధ్రవాఙ్మయవల్లికి ప్రథమావలంబన మిచ్చిన ప్రభువతంసము రాజరాజనరేంద్రునకు అమ్మంగదేవి, రేవలదేవి అను ఇద్దఱురాణు లుండిరి. వారిలో అమ్మంగదేవి పట్టమహిషి. ఆమె చోళుల ఇంటి ఆడుబడుచు. ఆమె కుళోత్తుంగ చోళదేవుడను పుత్రుని కనియెను. రెండవరాణియగు రేవలదేవికి సోమలదేవి యను పుత్రికపుట్టెను.

సోమలదేవి శాలివాహనశకము ౯౮౭-వ సంవత్సరమునం (అనగా క్రీస్తు శకము ౧౦౬౫-వ సంవత్సరము) దొక శాసనము వేయించినది. అది ద్రాక్షారామము (గోదావరిమండలములోనిది) నందు భీమేశ్వరాలయమున కలదు. దానియందు ఒక సంస్కృతశ్లోకమును, నొక తెలుగు సీసపద్యమును, ఆటవెలదియు గలవు. శాసనము చిన్ని అక్షరములతో రాతిమీద చెక్కబడియున్నది. శాసన భాగమంతయు నొకయడుగు పొడుగును అఱఅడుగు వెడల్పును ఉన్నది. మొత్తమున పంద్రెండుపంక్తులుకలవు. శాసన లేఖకుడు పెద్దనాచార్యుడు. ఇది సోమలదేవి వేయించిన శాసనప్రసంగతి.


సోమలదేవి తల్లిదండ్రులయందు విశేష భక్తిగౌరవములుగల రమణీమణి. ఆమె తాను వేయించిన శాసనమునందు తల్లియైన రేవలదేవిని భూమిదేవితో పోల్చి చెప్పుకొన్నది. రాజలోకముచే మ్రొక్కులంది చెన్నొందిన రాజమార్తాండునకు పుత్రికయైన తనతో ఇతరకాంతలు సరిరారని సోమలదేవి గొప్పగా శాసనములో చెప్పుకొన్నది. తల్లిదండ్రులయందామెకు భక్తిగౌరవములు విశేషమనుటకు ఇవి మంచి నిదర్శనములు.

సోమలదేవి భక్తిభావముగల పడతి. ఆంధ్రచళుక్యాన్వయులకు భీమేశ్వరుడు ఇష్టదైవతమనుట తెనుగువారికి తెలిసిన విషయము. క్రమాగతమగు కులమర్యాదననుసరించి ఆమె ద్రాక్షారామమందలి భీమేశ్వరస్వామికి అనేకములగు దానములు అర్పించెను. భీమేశ్వరవల్లభునకామె తొలుదొల్త సితమణిబంధ మొకటియు, మఱికొన్ని వడిమణులును ఇచ్చినది. అటుతరువాత ఆమె గంగయను పేరిటి వస్తువును స్వామికి సమర్పించినది. ఆవస్తువు ఆకాశగంగతో పోల్పదగినది.

తండ్రియగు రాజరాజనరేంద్రుడు కీర్తిశేషుడయిన రెండుమూడేండ్లకు పిమ్మట క్రీస్తుశకము ౧౦౬౫-వ సంవత్సరమున సోమలదేవి భీమేశ్వరునకు బంగారముతో చేయబడిన కల్పవృక్షకుసుమము (మందారపుష్పము) నొసగెను. అంతతో తృప్తినొందక ఆమె ఆసంవత్సరముననే భీమేశ్వరస్వామి సాన్నిధ్యమున అఖండదీపము ఉంచుటకు వెండితో పెద్ద ప్రమిదె చేయించి ఇచ్చెను. పాపపంకిలము నుండి విముక్తినొందుటకు సోమలదేవి ఇట్టి దానములు చేసినదని ఆమె వేయించిన శాసనము చెప్పుచున్నది.

దాననిరతియు, భక్తిభావము కలిగి సోమలదేవి ద్రాక్షారామ భీమేశ్వరునకు మణులు, సితమణిబంధము, గంగ అనబడు ఉరువు, కనకముతో చేయబడిన మందారపుష్పము, వెండితో నిర్మింపబడిన దీపప్రమిదె అర్పించి 'పురారాతి పదాబ్జపూజనాసక్తమతి' యగు రాజరాజునకు తగిన తనయ అని యనిపించుకొనినది.

—ఆంధ్రరమణీమణులు.



గోభూమి

శ్రీ నాగేశ్వరరావుగారు వ్రాసారు. శ్రీమతి భారతీదేవిగారు చక్కటి మునుపలుకులతో సువర్ణాక్షతలు చల్లారు. వెల నాలుగణాలు. గోమాతకు నివాళులిస్తూన్న ఓజనయిత్రి ముఖచిత్రం ఆకర్షిస్తూన్నది మనల్ని పల్లెటిదిక్కుల ఆచారాల చాయలకు. పుస్తకంలోపల పశువులూ, వాటి పోషణకు సంబంధించిన చిత్రాలు రెండు మూడున్నాయి.

పల్లెవాడలనుండి, పట్టణజీవితాన్ని ఆశించేవారికి 'నేనెట్లుపోయేది నిన్నొదిలి, నేనేటిసేసేది నిన్నొదిలి?' అనే 'ఆనాక్రమణ' అన్న గేయంలో వాపోతో చెప్పుకుంటాడు కవి. 'పశురాజూపలుకులు, ప్రార్థనలు, కృతజ్ఞత' అని ముప్విధంగా పశురాజుసేవల నొనర్చి 'విజయగానము' సేస్తాడు ఆఖరుగేయాల్లో.

'ఇది నీదీ అదినాదీ అని, చెట్టుపుట్టలూ, చెరువుచేనులా పంచుకొనుటకై ప్రాకులాడెడి, తుచ్ఛులనెల్ల తుదముట్టింపదె' అనేది కవి ఆశయంలావుంది. అందుకు 'మరలు తెచ్చుకు మనము ముందుకెళ్ళాలి' 'యెంత్రరాజ్యములోనె యెల్ల సౌఖ్యములు' అని అది గోభూమిగా వర్ణిస్తాడు. గేయాలు కదలించి మాటల్లో ముగించాడు కవి. పశువుల్లేందే మనకు బలమేలేదనే సత్యాన్ని బయలుపరచి, వాటిఎడ మన విధ్యుక్తధర్మాన్ని ప్రేరేపించుచున్న గ్రంథం.

కృపణజీవి

గీతికావ్యము: విద్వాన్ శ్రీ పాలెపు వేంకటరత్నముగారు రచించినది. ఆంధ్రీకుటీరము (పల్లిపాలెము) 'వనవాటి' లోని ఒకపూవు. అరచేయి అంతచిన్ని కబ్బం. చక్కటిఅచ్చు. 'అపరాత్పరు ప్రేమరాజ్యంబులోన నధికులనబడు మానవులందు కరుణ, యెంతవెదకిన గనరాదేమికతమొ'? ఈప్రశ్నే కథావస్తువుకు మూలం. గీతాల్లో 'టిఫెను, సిగరెట్లు, టిన్ను, స్టూడెంట్లుగ్రూపు' మొదలైన విదేశీ పదాలు, కవి స్వేచ్ఛగా అలంకారప్రాయంగా, కమ్మలజతలో తళుకురాలు అతికినట్లు ప్రయోగించాడు.

ప్రతిగీతం ఒక్కొక్క నాడినే పట్టి కదలించి, బలవంతాన్న ఆగుదామన్నా ఆగనీక, చివరికి 'కనులురెండును కారుమేఘములవోలె నశ్రుపూర్ణములై ధారల విరళముగకురిసి' మరీ వదలుతవి. ఔను 'కృపణజీవి జీవితం ఎంతజాలికలిగినది?

ఉన్నవాడిది తప్పైనా, అన్నమోరామచంద్రా అనేవాడిదే తప్పై, పైపెచ్చువానికే కోత. ఇదే నేటి ధర్మసంస్థలతీర్పు. కృపణజీవిని శ్రీకృష్ణగా చూస్తాడు కవి. చదివి ఆచరణలో పెట్టతగిన పలుకులు వినితీరాలి.

మాయలోకం

శ్రీముద్దా విశ్వనాథముగారి తూలిక రచించిన తొమ్మిది కథల సంపుటి.

సౌత్ యిండియా పబ్లిషర్సు లిమిటెడ్ వారు ప్రచురించారు చక్కటి కూర్పుతో. ఆరుఅణాలల్లో చక్కటి ముఖచిత్రమైన జీవిత తరంగాల్లో నోలలాడించిన వీరు వందనీయులు.

కథ వ్రాయటంకాను. చెప్పాలి! అందులోనూ యిల్లా చెప్పటం ఎంత కథకు డనిపించుకొన్నవానికీ కష్టమే. అట్లాంటిది తమస్వంతం చేసుకున్నారు శ్రీ విశ్వనాథంగారు. కథానిక (Short Story) యిల్లా ఉండాలి అనే ఒరవడి పెట్టి యిచ్చారు. వారూవీరూ అనకుండా, నవ్వులూ పువ్వులూగా, చదువుకోటానికీ, ఎన్నోవిషయాలు కళ్ళకు కట్టినట్లు తెలిసికోటానికీ వీలైన భాషా, సున్నితహాస్యం వెల్లివిరిసే యీ 'జీవిత తరంగాలు' కథాలోకంలో- జీవితపథాల్లోనే- కొత్త తెన్నులు తెరువగలవని ఆశిస్తున్నాం.

—అత్తిలి సూర్యనారాయణమూర్తి.

Printed at the Andhrabhumi Printing Works, 36 Mukatal Street. Vepery P.O, Madras.
Editor & Publisher: Andra Seshagiri Rao. B.A.